~~102169~~ 102170

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 100 • హైదరాబాద్ 1965 ఏప్రిల్, 17 శనివారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

నందీశ్వర సహిత శివలింగావిర్భావం

జమిస్తాన్‌పురాలో రోడ్డు తవ్వకాల్లో మరికొన్ని విగ్రహాల లభ్యి

హైదరాబాద్, ఏప్రిల్ 16: హైదరాబాద్‌లోని జమీస్తాన్‌పూర్ ప్రాంతములో మురికినీటి రోడ్డు కూలీల బృందము పనో తవ్వకం పనులు సాగిస్తుండగా నందీశ్వర సహితమైన శివలింగము ఒకటి భూగర్భము నుండి బైటపడింది. ఇంతేకాక నేడు ఒక స్త్రీ కొంపరితో వెళ్ళి సమీప ప్రదేశంలో కూడా తవ్వవలసిందని ఆజ్ఞాపించగా అక్కడ తవ్వేపరికి మరికొన్ని ఇత్తడి విగ్రహాలు బైటపడ్డాయి. ప్రజలంతా తీర్థమువలె వెళ్ళి చూస్తున్నారు. నగరశాఖ గెసు అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ, కార్పొరేటర్ శ్రీ పి. స్వామి, ఎం. ఎల్. ఏ. శ్రీ టి. అంజయ్యకూడా ఆ ప్రదేశాన్ని నేడు దర్శించారు.

భువనగిరి ఆస్పత్రికి శీతలయంత్రం

భువనగిరి, ఏప్రిల్ 16

భువనగిరితాలూకా పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థమై మృదులను నిలువచేసే శీతల యంత్రాన్ని ధర్మదాయకమిటీ వారు రు. 1500,00 లకు ఖరీదుచేసి భువనగిరి ఆస్పత్రికి అప్పగించారు. యిట్టి శీతల యంత్రాన్ని జిల్లా ఆరోగ్య శాఖాధికారి 10 ఏప్రిల్ నాడు 4 గంటలకు ప్రారంభోత్సవం జరిపారు ఈ ఆస్పత్రిలో రోగులకు సరియైన సదుపాయములులేవని, ప్రసూతి శాలల్లో నీటికొరత ఉన్నదనీ, శాఖాధికారి దృష్టికి తీసుకొనిరాగా పై సమస్యలను విచారించి 15 రోజులలోమ దులు, పడకలు నీటిసౌకర్యములు కలుగచేస్తామని కొందరిని టార్చిస్ఫర్ చేయుదుమని అన్నారు.

చర్చలకు సన్నతిచూపినప్పటికీ పాకిస్థాన్‌మొండివైఖరి

భుట్టో చమత్కార ప్రలాపాలు

చైనా-ఇండియా వివాదానికి మధ్యవర్తిత్వం చేస్తాడట

కలకత్తా, ఏప్రిల్ 16

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు సంఘర్షణల పరిస్థితి ఇలా కొనసాగడమేమీకాగుండలేదనీ ఏదైనా న్యాయ సమ్మతమైన పరిష్కారానికై ఉభయ దేశాలూ సంప్రదించుకోవాలని పాక్ విదేశాంగమంత్రి భుట్టో ఈవేళ ఢాకా విమానాశ్రయములో విలేఖరులతో మాట్లాడుతూ అన్నాడు.

సంప్రదింపుల పద్ధతికి పోకుండా బలప్రయోగంద్వారా పరిష్కారానికి పూనుకోదలిచెట్లయితే పరిష్కారమంటూ ఉండకపోగా ఘాతాలు పాకిస్థాన్ ఎదుర్కొనవడం సహజమని భుట్టో జోదిరించాడు.

తూర్పు సరిహద్దుల్లో ఏమీ వివాదం లేదు. ఇక పశ్చిమసరిహద్దుల్లోనే వివాదగ్రస్త ప్రాంతాలున్నాయి. వీటి పరిష్కారం కూడా కష్టమేమీ కాదని భుట్టో పేర్కొన్నాడు. మంత్రుల స్థాయి చర్చలకు అవకాశ ముందన్న ప్రశ్నకు జవాబిస్తూ ఎప్పుడూ శాంతియుత పరిష్కారాన్నే ప్రతిపాదించామన్నట్లు భుట్టో మాట్లాడాడు. చైనా, ఇరాన్, ఇరాన్వంటిదేశాలతో సరిహద్దు సమస్యలు పరిష్కరించుకున్నాం, భారత దేశముతో కూడా కొంతవరకూ ఇటువంటి పరిష్కారం జరిగిందని అతడు ప్రస్తావించాడు.

చైనా- ఇండియా వివాదములో పాకిస్తాన్ మధ్యవర్తిత్వానికి సిద్ధపడగలదని భుట్టో తానుగా ప్రస్తావించి చైనా కూడా ఇండియావలెనే పాకిస్తాన్‌కు పొరుగురాజ్య మన్నాడు. భారతదేశం సైనిక సహాయాన్ని స్వీకరించడంవల్ల క్లిష్ట సమస్య లేర్పడ్డాయనీ పాకిస్థాన్ సైనికసహాయ స్వీకారంవల్ల అలాంటి దేమీ లేదని ప్రస్తావించిన భుట్టో తన భావమేమిటోస్పష్టంచేయలేదు.

చైనా సహాయం పొందాడో, అన్ని సంబంధాలూ తెగతెంపులు

షేకబ్దుల్లా విషయమై ప్రధాని శ్రీ శాస్త్రి విస్పష్ట ప్రకటన

అలహాబాద్, ఏప్రిల్ 16

కాశ్మీర్ విషయంలో చైనానుండి సహాయం పొందడానికి షేకబ్దుల్లా ప్రయత్నించేట్లయితే ఇక ఆతనికి భారతదేశంతో ఎట్టి సంబంధాలూ ఉండబోవని ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో స్పష్టపరిచారు.

భారత ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వం గనుక షేకబ్దుల్లా విదేశాలకువెళ్ళి కాశ్మీర్‌ను గురించి తన ప్రచారం తాను చేసుకోడానికి అభ్యంతరం పెట్టలేదు. ఆతడు చైనా ప్రధానిని కలిసి చర్చలు సాగించేదానా వస్తాడని భారతప్రభుత్వము కలలో కూడా అనుకోలేదు. ఆతడు చైనా సహాయమే పొందేట్లయితే ఇక భారత దేశంతో ఆతని సంబంధాలన్నీ తెగతెంపు లైనట్లే-అని శ్రీ శాస్త్రి విపులీకరించగా హర్షధ్వనులు చెలరేగాయి. కాశ్మీర్ భారతాంతర్భాగమేనని శ్రీ శాస్త్రి ప్రస్తావించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కూడా నేడు అలహాబాదునకు చేరుకోగానే విలేఖరులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ షేకబ్దుల్లా విషయంలో భారత ప్రభుత్వ విధానం సుస్పష్టమనీ ఇక తనకేది మంచిదనుకుంటే అది అనుసరించడం షేక్ సాహెబ్ బాధ్యతలోని వ్యవహారమనీ అన్నారు.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్

హైదరాబాద్, ఏప్రిల్ 16

దోమల గుడాలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ యొక్క వైమానికశాఖ పాలపత్సరిక శ్యాపును శానివ సభ్యులు శ్రీ రోడామిస్త్రీ నిన్న ప్రారంభోత్సవము చేసింది.

నీటిసమస్యలు అభివృద్ధికి కార్పొరేషన్ నిస్సహాయ స్థితి

ప్రత్యేక సమావేశంలో ప్రతిపక్షాల తీర్మానం "వదులుకుంటూ" నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 16

జంటనగరాల్లోను-ముఖ్యంగా సికింద్రాబాద్ డివిజన్‌లో-ప్రజలనీటి సమస్యలు అవసరాలను తీర్చడంలో ప్రభుత్వము, కార్పొరేషన్ విఫలమయ్యాయని పేర్కొంటూ తక్షణం నీటి సమస్యల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని 26 మంది ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన తీర్మానం వదిలివేసుకుంటూ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో మెజార్టీ సభ్యులు నిర్ణయించారు.

మేయర్ శ్రీ యం. ఆర్. శ్యామరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. తాను ప్రతిపాదించిన తీర్మానముపై చర్చకు కనీసము ఐదు నిమిషాలైనా జవాబిచ్చే అవకాశము ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ సాంబమూర్తి కోరగా మేయర్ నిరాకరించినందుకు ప్రతిపక్షాలవారంతా వాకౌట్ జరిపారు.

శ్రీ సాంబమూర్తి తన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ హైదరాబాదులో 8-9 గంటల వేళ వదులు తుంటారనీ సికింద్రాబాదులో 4 గంటలకే వదులుతుంటారనీ ఏమైనా జంటనగరాలలోను మనిషికి 8 గ్యాలన్ల నీరైనా రోజుకు లభించడము కష్టమవుతున్నదనీ అన్నారు. మనిషికి కనీసము 15 గ్యాలన్ల నీరవసరమనీ ప్రస్తుతముసికింద్రాబాదు సహారా ఎడారి అవుతున్నదనీ జంటనగరాల నీటి అవసరాలు తీర్చే విషయమై ప్రభుత్వమువద్దకు కార్పొరేషన్ ఒకరాయబార వర్గాన్ని పంపాలనీ శ్రీ సాంబమూర్తి సూచించారు. శ్రీ ఇ.వి.పద్మనాభం తీర్మానాన్ని బలపరిచారు.

సికింద్రాబాద్‌లో నీటి సప్లయి పరిస్థితిని పునర్వ్యవస్థీకరించేందుకు 1962 లో మంజూరైన పథక మేమైందని డిప్యూటీ స్పీకర్ శ్రీ వెంకయ్య ప్రశ్నించారు. కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ జవాబిస్తూ ప్రస్తుత నీటిసప్లయి వ్యవస్థకంటోన్మెంటు బోర్డువారు కార్పొరేషన్‌కు అప్పగించిన వ్యవస్థ అనీ ప్రతి మనిషికి రోజుకు 40 గ్యాలన్ల నీరు అవసరము ఉండగా 14 గ్యాలనులు ఇప్పుడు సప్లయి అవుతున్నాయనీ 8 లక్షల గ్యాలన్‌ల నీటి అవసరాలకుగాను 26లక్షల గ్యాలన్‌లే ఇప్పుడు అందించబడుతున్నాయనీ అందునా 4లక్షల గ్యాలన్‌లు పరిశ్రమలకు పోతున్నాయనీ ఇప్పటికీ కొత్తగా 5700 నీటి కనెక్షన్‌లు ఇవ్వడుతున్నాయనీ 1941లో మొత్తం కనెక్షన్‌లు 8700 అనీ వివరించారు. మంత్రి అసెంబ్లీలో చెప్పినట్లు జూన్ నుండి మంజీరా పథకం ఆమలు జరిగితే తొలిదశలో 40 లక్షల గ్యాలన్‌లు రెండో దశలో మరో 30 లక్షల గ్యాలన్‌ల నీరు అదనంగా లభిస్తాయని శ్రీ అజిత్‌సింగ్ అన్నారు. ఈ పథకం వచ్చినా కింగ్స్‌వే, మహాత్మా గాంధీరోడ్ ప్రాంతాలకుతప్ప మిగతా భాగాలకు లాభం ఉండదు. మెయిన్ లైన్‌లు మార్చాలని ఐదేళ్ళ క్రితము మంజూరైన పథకం నిమిత్తం 20 లక్షలు కేటాయింపబడగా ఇప్పటికి 12లక్షలు వ్యయపరుప బడ్డాయి. మెయిన్ లైన్‌లు పూర్తిగా మార్చడానికి ఇంకో 20లక్షలు అవసరం. ప్రభుత్వం 10లక్షలు సహాయంచేస్తే కార్పొరేషన్ అపని పూర్తిచేస్తుంది అని కమిషనరు తెలియజరిచారు.

శ్రీ కె. ఆర్. అబ్బయ్య, వాజిరుద్దీన్‌లు ఈ పరిస్థితిని విమర్శించారు రహమతుల్లా (కాం) మంత్రి వాగ్దానం చేసి ఉన్నారు కాబట్టి ఇక భయపడనక్కరలేదన్నారు. మంజీరానుండి పాత నగరానికి నీటిసప్లయికై మంత్రి చర్యలు తీసుకోనందుకు శ్రీ వి. వీరస్వామి (కాం) విమర్శించారు. బన్సీలాల్‌పేట, పూలోక్‌పూర్ లోయిగూడాల్లో నీటికొరత తీర్చడానికి లారీలద్వారా సప్లయి జరిపించాలని శ్రీ కె. వెంకటేశం (ఎస్. ఎస్. పి) అన్నారు. మరి మంత్రుల ఇండ్లలో ఉద్యానాలకు పూలచెట్లకు పళ్ళపుల కొట్టాలకు నీరుండగా లేనిది ప్రజల కెందుకు లేదని ఒవైసీ (మజ్లిస్) సవాల్ చేశారు.

కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ నరసింహారావులు చర్చను ముగిస్తూ ప్రభుత్వం నీటిసప్లయికై తగు చర్యలాలోచిస్తున్నప్పుడు ఈ తీర్మానం అనవసరమన్నారు.

తీర్మానం వదిలివేయ వచ్చునని మెజార్టీ ఓటుతో కార్పొరేషన్ నిర్ణయించింది.

ప్రతి కార్పొరేటర్‌కు ఏడాదికి రు. 1800 ప్రయాణ భత్యం

హైదరాబాద్, ఏప్రిల్ 16

ప్రతి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సభ్యునికి నెలకు 150 రూపాయలు ప్రయాణ భత్యం ఇవ్వటానికి, స్టాండింగ్ కమిటీ, అడ్‌హాక్ కమిటీ, స్పెషల్ కమిటీ సభ్యులకు 50 రూపాయలు నెలసరి భత్యం ఇస్తారు, ఈ అలవెన్సులు ఆగస్టు8, 1964నుంచి యిస్తారు.

అంతర్రాష్ట్రీయ విద్యుచ్ఛక్తి సరఫరా పథకం

దక్షిణ మండలపు బోర్డులో చర్చ

కె. గుహూరు, ఏప్రిల్ 16

రాష్ట్రాలమధ్య విద్యుచ్ఛక్తి సరఫరాచేసే పథకం దక్షిణ భారతములో అమల్లోకి వస్తున్న విధానాన్ని నిన్న ఇక్కడ జరిగిన దక్షిణప్రాంత విద్యుచ్ఛక్తిబోర్డు సమావేశంలో చర్చకు వచ్చింది. బోర్డు ఛయిర్మన్ శ్రీ కె. వి. నర్సింగరావు అధ్యక్షత వహించారు.

ఈ అంతర్రాష్ట్రీయ విద్యుచ్ఛక్తి నిర్మాణాన్ని త్వరితంగా పూర్తిచేయాలని నిర్ణయం తీసుకోబడింది. దానితోబాటు విద్యుచ్ఛక్తి ఎంత మోతాదులో సరఫరా చేసుకోవాలో, సూపర్ గ్రిడ్ డైరెక్టొరేట్ పరిశీలించి బోర్డుకు తెలుపుతుందని కూడా అంగీకరించారు. ఇంకా ఇతరపరిపాలనా వ్యవహారాలను కూడా బోర్డు చర్చించింది.

ఈసమావేశానికి మైసూరు రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు ఛయిర్మన్ శ్రీ జి. సాంబశివయ్య, కేరళ విద్యుచ్ఛక్తి బోర్డు ఛయిర్మన్ శ్రీ యు చందూ నాయర్, మద్రాసు విద్యుచ్ఛక్తిబోర్డు అదనపు ఛయిర్మన్ శ్రీ పి. ఎ. రామన్, కేంద్ర విద్యుచ్ఛక్తి అధికారి శ్రీ యస్. యస్. మూర్తి, ఇతర రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు కూడా హాజరయ్యారు.

ఈబోర్డు తదుపరి సమావేశం జూన్ మూడో వారంలో జరుగుతుంది.

ఈ పద్ధతిలాభంలేకుంటే ఇతర పద్ధతులకైనా సిద్ధమేనని ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

ఈ పరిస్థితుల్లో పెకింగ్‌భక్తులూ, బ్లాక్ మార్కెటీర్లు, అవినీతి పరులైన ఉద్యోగులూ దేశద్రోహులేనని హోంమంత్రి శ్రీనందా

అలహాబాద్, ఏప్రిల్ 16

కచ్-సింధు సరిహద్దుల విషయంలో పాకిస్థాన్‌తో ఏర్పడిన వివాదంసంప్రదింపులద్వారా పరిష్కారంకాకుంటే భారత ప్రభుత్వము ఇతర విధాల ప్రయత్నించి పాకిస్థాన్‌ను భారత భూభాగం నుండి వెడలగొట్టవలసి ఉంటుందని భారతప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి నేడు అలహాబాదులో కాంగ్రెసుకార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు. ఇండియా చర్చలకు సిద్ధమే నన్న జవాబుకు పాకిస్థాన్‌నుండి ఇంకా ఎట్టి సూచనా రాలేదన్నారు.

తనస్వస్థలమైన అలహాబాదుకు మూడుదినాల మకాంపై ప్రధాని శాస్త్రి ఈవేళ ఉదయం రాగా బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడింది. బహాలీ విమానాశ్రయము లోను సర్క్యూట్ హౌస్‌కు గల అరు మైళ్ళ రోడ్డుపొడవునా వేలాది ప్రజలు హారతులు జయజయ నినాదాలు చేశారు. సర్క్యూట్ హౌస్‌లో ఆయన పలువురు అధికారుల్ని అనధికారుల్ని కలిసి చర్చించారు.

కొన్నాళ్లుగా మన సరిహద్దుల్లోకి పాకిస్థాన్ సేనలు తెచ్చి మోహరిస్తున్నదనీ పరిస్థితి ఎటువచ్చినా ఎదుర్కొడానికి మనంకూడా తగు చర్యలు తీసుకుంటున్నామనీ ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు. చైనా-పాకిస్థాన్ల దోస్తీవల్ల మనకు మరింతప్రమాదస్థితి ఏర్పడిందనీ ఈ రెండుదేశాలూ ఎప్పుడేమి తలపెడుతాయో ఎవరికీ తెలియదన్నారు. మూడునెలలుగా పాకిస్థాన్ సరిహద్దు ఉల్లంఘనలు మితిమీరుతున్నాయని శ్రీ శాస్త్రి చెప్పారు. కచ్ సరిహద్దుల్లో సర్దార్ చౌకీని తిరిగి మనవారు స్వాధీనము చేసుకున్నారనీ కంజర్‌కోట మాత్రము ఇంకా పాక్ ఆధీనంలోనే ఉన్నదనీ ఆయన అన్నారు. పాకిస్థాన్ ప్రతిపాదించిన మేరకు సప్రదింపులు జరిగి అంతా సవ్యంగా పరిష్కారమైతే మేలేనని శ్రీ శాస్త్రి అన్నారు. లేకుంటే మనము వేరే పద్ధతులనుసరించాల్సి రాగలన్నారు.

త్వరలో వి. కాంగ్రెసులో విభేదాలు నాటికి పెరుగుతున్నందుకు ప్రధాని శ్రీ శాస్త్రిసందలించారు. కాంగ్రెసు కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళి పాన్లను కలిసి అధికోత్పత్తికి తోడ్పడాలని కూడా శ్రీ శాస్త్రి కోరారు. అధికోత్పత్తికయి గ్రామాల మధ్య పోటీ ఉండాలన్నారు.

స్వరాజ్ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి శ్రీ శాస్త్రి రావలసినమార్గం ఆఖరు క్షణంలో మార్చబడింది. ఇందువల్ల వేలాది ప్రజలు ఆయన దర్శనం చేసుకోలేక నిరాశపాలయ్యారు. సమాజవాది యువకసభ, ప్రజాసోషలిస్టుపార్టీలవారు నల్లజండాల ప్రదర్శనం చేయదలిచినట్లు తెలిసి మార్గంమార్చబడిందట. ప్రతిపక్షాల ప్రదర్శనల నెదుర్కొవాలిగాని భయపడమనుకని శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు.

అధికార భాషపై తిరిగి హామీ

శ్రీ శాస్త్రి నేడు ఒక బహిరంగ సభలోకూడా ప్రసంగిస్తూ దక్షిణాది వారిపై హిందీని అధికారభాషగా బలవంతాన రుద్దేశక్తిలేదని మళ్ళీ హామీ ఇచ్చారు. దక్షిణాదిన హిందీని అభ్యసిస్తునేఉన్నారనీ ప్రతియేటా మద్రాస్ రాష్ట్రంలో 40 వేల మంది దాకా హిందీ పరీక్షలకు వెళ్ళుతున్నారనీ ఆయన అన్నారు. లింకు భాషలోసంహిందీవాడుకు తొందరపాటు చూపరాదని శ్రీ శాస్త్రి సూచించారు.

శ్రీ శాస్త్రి అమెరికా పర్యటన వాయిదా

జూన్‌లో తనకు తీరికలేని కార్యక్రమాలు ఉన్నట్లు ప్రెసిడెంట్ జాన్సన్‌నుండి లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

భారతప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి తమ అమెరికా పర్యటనను ఈ సంవత్సరాంతానికి వాయిదా వేసుకున్నారు. జూన్‌లో తాను చాలా కార్యవ్యగ్రుడనైఉంటాను కాబట్టి మరో తీరికసమయాన రావలసిందిగా ప్రెసిడెంట్ జాన్సన్ వ్రాసిన లేఖను ఒట్టి ఈ వాయిదా జరిగింది.

మునుపు నిర్ణయమైన కార్యక్రమం ప్రకారమైతే శ్రీ శాస్త్రి జూన్ 2నుండి వారందినాలు అమెరికాలో పర్యటించాల్సి ఉంది.

ప్రధాని అమెరికా పర్యటన కార్యక్రమం వాయిదావేయవలసివచ్చినవిషయమై నేడొక అధికారప్రకటన వెల్వడింది.

జూన్‌లో అమెరికా పర్యటనకు రామన్న ఇతర దేశాల ప్రముఖులకు కూడా వారి వారి కార్యక్రమాల్ని వాయిదావేసుకోవాల్సిందిగా అభ్యర్థిస్తూ ప్రెసిడెంట్ జాన్సన్ లేఖలు పంపినట్లు తెలుస్తున్నది. శ్రీ శాస్త్రి కన్నముందే అమెరికావెళ్ళవలసిన పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ కూడా తన కార్యక్రమము వాయిదా వేసుకున్నాడట. ప్రధాని శాస్త్రి మే31, జూన్1 తేదీల్లో జరుపదలిచిన కెనడా పర్యటన కూడా వాయిదావేసుకున్నదీ లేనిదీ తెలియదు.

ప్రెసిడెంట్ జాన్సన్ లేఖ నిన్న శ్రీ శాస్త్రికి చేరిది. ఈ ఉదయం మూడు దినాల మకాముపై అలహాబాద్‌కు ప్రయాణమై వెళ్ళేముందు శ్రీ శాస్త్రి తమపర్యటన వాయిదా వేసుకొంటూ నిర్ణయము గైకొన్నారు.

వీట్నాం సమస్య, అమెరికన్ కాంగ్రెసు సమావేశాలు జాన్సన్ అభ్యర్థనకు మూలమైఉంటాయని పరిశీలకులు భావిస్తున్నారు.

వీట్నాం సమస్యవల్ల అమెరికా కాంగ్రెసువల్ల తన అన్నపర్యటాల్ని జాన్సన్ రద్దుచేసుకొని ఇతర దేశాల ముఖ్యుల రాకల్ని కూడా పరిమితపరిచిందుకు పూనుకొన్నట్లు వాషింగ్‌టన్‌లో వైట్‌హౌస్ ప్రకటించింది కూడా.

రాజనీతిజ్ఞుల విభ్రాంతి

ప్రధాని శ్రీ శాస్త్రి పర్యటనను వాయిదా వేసుకోవలసిరావడం జాన్సన్ కోరడంపట్ల ఢిల్లీలోని రాజనీతివేత్తలు విభ్రాంతి వెల్లడించారు. జాన్సన్‌కు తీరికలేని కార్యక్రమాల మాట అలావుంచి అసలు ఈ లేఖకు అర్థరాత్రి మేమిటూఅని వారు అల్లోచిస్తున్నారు. శ్రీ శాస్త్రి జూన్‌లో అమెరికా రానున్నట్లు నిర్ణయింపబడేనాటికే జాన్సన్ అమెరికా కాంగ్రెసు సమావేశాల గడ్డిలో ఉటాడని ఎరిగిఉన్న విషయమే ఇదేమి కొత్త కార్యక్రమము కాదు. శ్రీ శాస్త్రి అమెరికా వెళ్ళి జాన్సన్‌తో చర్చలు జరుపడం సహాలకి వీట్నాంసమస్యపై తగు నిర్ణయాలకు దోహదపడేనని రాజనీతిజ్ఞులు ఆశించినన్నారు. ఇప్పుడు శ్రీ శాస్త్రి కెనడా కూడా వెళ్ళకపోవచ్చునని అనుకుంటున్నారు.

కృష్ణానదిలో పడవలు మునిగి 17 గురి దుర్మరణం

కనుపించని వారిలో ఎంతమంది చనిపోయారో తెలియనిస్థితి: అన్వేషణ కొనసాగుదల

విజయవాడ, ఏప్రిల్ 16

సీతానగరంవద్ద కృష్ణానదిలో నిన్న జరిగిన పడవప్రమాదంలో కనీసం 17 గురైనా చనిపోయిఉంటారనీ, ఇంకా అనేక మంది నీటమునిగి ఉంటారని ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. సీతానగరం విజయవాడ పరిసరాలలోనే కృష్ణానది అవలిగట్టున ఉన్నది.

ఒకదాని కొకటి కట్టినటువంటి ఎనిమిది పడవలు మునక పాలవడంతో ఈ సంఘటన జరిగింది. నేటి ఉదయము అందిన అధికార వార్తలను బట్టి ప్రమాదం గతరాత్రి 6.30-7 గంటల మధ్య జరిగినదనీ, గుంటూరు జిల్లా వైపున కృష్ణానది సీతానగరము దరికి 400 గజాల దూరములోనే సంభవించినదని తెలియుచున్నది. ఇక్కడ నదిలోనీరు 20 అడుగులలోతు ఉన్నదట.

బాపట్ల, గుంటూరుకు చెందిన యాత్రిక బృందము ఒకటి విజయవాడ వెళ్ళి తిరిగి వస్తూండగా వారు ప్రయాణం చేస్తున్న ఎనిమిది పడవల్లో ఒకదానికి రంధ్రంపడి నీరులోన ప్రవేశిస్తున్నట్టు ఒకరు చూశారు. దానితో గందరగోళం మొదలయినది. ముఖ్యముగా స్త్రీలు ఆందోళన అధిగమించి చిందరవందర చేయడంలో మొదటిపడవలూ మునకపాలయినవి.

సుమారు 60 మంది ఈమధ్యబడ్డుకు చేరుకున్నట్టు ఉంటారని భావించబడుతున్నది. ఈ పడవలలో వొకదానిలో ప్రయాణం చేస్తున్నటువంటి ఇద్దరు పోలీసుజవాన్‌లు సమారుడజన్ మంది స్త్రీ ప్రాణాలు కాపాడారు

ఈ పడవల్లో యెంత మంది ప్రయాణం చేస్తూఉండిరో చెప్పడానికి పోలీసు అధికారులు తమవద్ద ఆధారమేమీలేదని పేర్కొంటున్నా అనధికార వార్తల ప్రకారం సుమారు 80 మంది ప్రయాణం చేస్తూన్నారని భావించటం జరుగుతున్నది.

ఇప్పటివరకు 11 శవాలు కనుగొనబడినవి. వాటినిబంధువులకు ఇచ్చివేశారు. వీటిలో మూడు భౌతిక కాయాలు స్త్రీలవి. తప్పిపోయినవారి కొరకు అన్వేషణ జరుగుతున్నది.

చనిపోయినవారికు టుంబాలకు గుంటూరుజిల్లాకలెక్టరు తగుసహాయం అందజేయడానికి కృషి చేస్తున్నారు.

ఏడుగురి నామినేషన్ పత్రాలకు ఆమోదం

మహబూబాబాదు ఉప ఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 16

వరంగల్ జిల్లా మహబూబాబాద్ పార్లమెంటు నియోజక వర్గములో జరగబోయే ఎన్నికకు వేసిన ఏడు నామినేషన్‌లు సక్రమంగానే వున్నాయని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు.

పోటీనుంచి విరమణకు గడువుతేది ఏప్రిల్ 17. మే 9న పోలింగ్ జరుగుతుంది.

చిన్న పత్రికల విచారణ సంఘం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతన ఏర్పాటైనటువంటి చిన్నపత్రికల విచారణ సంఘము బొంబాయి, పూనా, అహ్మదాబాదులలో ఈనెల 17 నుండి 22 వరకు పర్యటించనున్నది. ఈ మూడు కేంద్రాలలో మొత్తము 130 మందిని ఈసంఘము విచారణకు ఆహ్వానించింది.

తొలిసారిగా క్షిపణుల ప్రయోగం

ఉత్తర వీట్నాంలో 7వంతెనలు ధ్వంసం చేస్తూ 80 అమెరికన్ విమానాలదాడి

సైగాన్, ఏప్రిల్ 16

ఈవేళ హనాయికి దక్షిణాన 250 కిలోమీటర్ల దూరాన అమెరికా బాంబర్లు 7 రోడ్డువంతెనల్ని ధ్వంసంచేశాయి. మూడు ప్రత్యేక దాడులుజరిగి తొలిదాడిలో అమెరికా సప్తమనౌకాదళం మొట్టమొదటిసారిగా 600 పౌన్ల క్షిపణుల్ని కూడా ప్రయోగించింది.

హనాయ్-లావోస్ సరిహద్దుల్లోని వీట్‌కాంగ్ స్థావరాలకై ఉద్దేశించిన ఈదాడిలో 80 విమానాలు పాల్గొన్నాయి.

ఈదాడుల సందర్భంగా 7అమెరికా విమానాల్ని కూల్చినట్లు నవచైనా వార్తాసంస్థ తెలుపుతున్నది.

మూడుసార్లు నేడు అమెరికావిమానాలు నౌకాశ్రయవిమానాలుదాడులు చేసి క్షిపణులు కూడా వాడినా ఉత్తర వీట్నాం విమానాలేమి ఎదుర్కొననే లేదనీ అమెరికా విమానాలన్నీ క్షేమముగా తమ స్థావరాలకు చేరుకున్నాయనీ దక్షిణ వీట్నాం సైనిక కేంద్రం నుండి ప్రకటించబడింది.

మూడో ప్రణాళికా చివరి సంవత్సరానికి జపాన్ సహాయం

1.0 మిలియన్ డాలర్లకై భారతప్రభుత్వ సూచన

టోకియో, ఏప్రిల్ 16

మూడోప్రణాళిక చివరి సంవత్సరానికై 120 మిలియన్ డాలర్ల ధన సహాయం అవసరమని భారతప్రభుత్వం జపాన్ ప్రభుత్వానికి తెలిపినట్లు సమాచారం అందింది. అసలు ఎంతసహాయం మంజూరు చేయడానికి వీలున్నదో రెండుమూడు రోజుల్లో జపాన్ ప్రభుత్వము తెలుస్తుంది. కాని ఈవిషయము ఏప్రిల్ 21న వాషింగ్టన్‌లో జరిగే భారత సహాయక రాజ్యాల సమావేశములో మాత్రమే ప్రకటించబడుతుంది.

మూడో ప్రణాళికకై భారత దేశానికి జపాన్ యిప్పటికి 22 మిలియన్ డాలర్ల సహాయం అందింది.

మునుపటికన్న ప్రమాదం హెచ్చింది: హోంమంత్రి హెచ్చరిక

ఆగ్రా, ఏప్రిల్ 16: ఈనాడు చైనా పాకిస్థాన్లనల్ల దేశానికేర్పడిన ప్రమాదం నిజంగా ఎంతో హెచ్చుస్థాయిలో ఉన్నదనీ ఉన్నపరిస్థితి తగ్గించి ఆలోచించడముగాని అతిశయోక్తితో యోచించడముగాని ఎన్నడూ చేయలేమనీ ప్రభుత్వముతోపాటు ప్రజలు కూడా నడుంబిగించి స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి పూనుకోవాలనీ హోమ్ మంత్రి శ్రీ నందా ఇక్కడి బిహార్ భారత సేవక సమాజ్ సభల్ని ప్రారంభిస్తూ నేడు హెచ్చరించారు.

కచ్ సరిహద్దులలో ప్రమాద స్థితిని తానుకన్నారాచూసివచ్చానని అక్కడి మన పోలీసు దళాలు వీరోచితంగా పాకిస్థాన్ దళాల్ని ప్రతిఘటించాయనీ ఆయన అన్నారు. పొలాలలో కర్మాగారాలలో ప్రజలు అవిరళ కృషి చేసి రక్షణశ్రేణులకు అవసరవస్తువుల్ని సమకూర్చాలన్నారు. ఈపరిస్థితులలో దేశ ఆర్థిక వ్యవస్థకు గోతులు తవ్వుతున్న పెకింగ్ భక్తులుగానీ, బ్లాక్ మార్కెటీర్లుగాని, అవినీతిపరులైన అధికారులుగాని దేశద్రోహులేనని శ్రీ నందా స్పష్టంగా చెప్పారు. వీరికి ప్రజలే తగు బుద్ధి చెప్పాలన్నారు.

కనకదాస నాల్గవ శతజయంత్యుత్సవాలు

ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ చే ప్రారంభం

ధార్వాడ్, ఏప్రిల్ 15

ప్రముఖ వాగ్గేయకారుడు కనకదాసు సంపన్న కుటుంబంలోని వారనీ, ఆయన మహాయోధుడే గాక, పరిపాలనాదక్షుడనీ, అయితే భౌతిక సంపద మానవుడికి మనస్సంతృప్తి నివ్వజాలదని గ్రహించి, వాటిని త్యజించి, మానవ సేవకూ, మాధవ సేవకూ తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడనీ ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ధార్వాడ్‌లో కనకదాస నాల్గవ శతజయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు. కనకదాసు దక్షిణ భారతదేశమంతా పర్యటించారనీ, ఆయన కన్నడం లోరచించిన కృతులకు శాశ్వతత్వసిద్ధి చిందనీ ఆయనకుకులంకి శాస్త్ర (యాదవ) దేవాలయంలోకి ప్రవేశం నిరాకరించడంతో, కుల మత విభేదాలు తొలగించి సర్వసమానత్వం కోసం కృషిచేయడానికి ఆయన కంకణము కట్టుకున్నారన్నారు.

ఈ మహనీయుని వాల్గవశతజయంతుత్సవాలను జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నందుకు మైసూరు ప్రభుత్వాన్ని శ్రీ కీర్ అభినందించారు. శ్రీకనకదాస రచనలను యితర భారతీయ భాషలలోకి అనువదించవల్సిన అవసరం ఎంతైనా వుందని కూడ ఆయన అన్నారు.

పశ్చిమ భారతావనిలో లోహ పనిముట్ల తయారీ

డాక్యుమెంటరీ విడుదల

బొంబాయి, ఏప్రిల్ 16

ప్రాచీన కాలంలో భారతదేశంలో ఇనుము తుక్కు పాత్రలూ, వస్తువులూ ఎలా ఉత్పత్తి చేయబడేవో వివరించే డాక్యుమెంటరీ చిత్రాన్ని భారత ప్రభుత్వ ఫిల్మ్సు శాఖ యీ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా విడుదలచేస్తోంది. ఈ చిత్రంపేరు "లోహకారులు" మధ్య భారతంలో కొన్ని ప్రాంతాలలో యీ వాటికీ అలనాటిపనిముట్లు వాడుకలోవుండడం గమనార్హం.

భారత వార్తా చిత్రం

గాంగ్‌టాక్‌లో సిక్కిం రాజు పట్టాభిషేక మహోత్సవ దృశ్యాలు ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల అవుతున్న భారత వార్తా చిత్రములో ప్రముఖంగా చిత్రీకరించబడ్డాయి.

కిలకత్తాన ద్రాను, బొంబాయిల్లో జరిగిన వైశాఖీయాన దినోత్సవ దృశ్యాలూ, న్యూఢిల్లీలో వ్యవసాయ పరిశోధనాసంస్థవజ్రోత్సవ దృశ్యాలూ కూడా యిందులో వున్నాయి.

విశాఖపట్నం డాక్ లేబర్ బోర్డు ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 16

శ్రీ సి. ఆర్. రెడ్డి అధ్యక్షులుగా విశాఖపట్నం డాక్ కార్మిక బోర్డు ఏర్పాటు అయింది

ఈ బోర్డులో పోర్టుకార్మికుల యూనియన్ తరపున డాక్ వర్కర్స్ యూనియన్ తరపున ఇద్దరిద్దరు ప్రతినిధులు మిపి గ్ కంపనీల [illegible] కార్మికుల యజమానుల ప్రతినిధులు కూడా ఈ బోర్డులో వుంటారు

చైనా సహాయంతో నేపాల్‌లో ప్రాజెక్టులు

ఖాట్మండూ, ఏప్రిల్ 16

నేపాల్ యొక్క ప్రాదేశిక అధిక్యతను, సమగ్రతను కించపరిచే ఎటువంటి ఒడంబడికనూ ఏదేశంతోనూ చేసుకోలేదని నేపాల్ ప్రభుత్వం నిన్న ప్రకటన చేసింది.

భారతదేశానికి సరిహద్దుపోడవునా నేపాలులో రైల్వే సహాయంతో ఎటువంటి ప్రాజెక్టులు నిర్మించటానికి ఒడంబడికలుచేసుకోబోమని భారతదేశంతో ఒడంబడిక చేసుకొన్నట్లు వచ్చిన వార్తలను నేపాల్ విదేశాంగశాఖ ఖండించింది.

నేపాల్ ప్రభుత్వం ఏమిత్రదేశము సహాయసహకారాలకోసమైనా నేపాల్‌లో ఎక్కడ నిర్మించే ప్రాజెక్టుకోసమయినా అడగటానికి నేపాల్ ప్రభుత్వానికి సర్వహక్కులు వున్నాయని ప్రకటించింది.

నేపాల్ ప్రభుత్వం నిర్మిస్తానన్న రోడ్లు ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించకుండా తన తటస్థతానే ఉపసంహరించుకొన్నదన్న వార్త నిరాధారమని నేపాల్ ప్రభుత్వ ప్రకటన తెలియచేస్తోంది.

నిజామాబాదులో శ్రీరామ నవమి ఉత్సవాలు

నిజామాబాదు ఏప్రిల్ 16

యల్లమ్మగుట్టపై ఈనెల 10 వ తేదీన శ్రీరామనవమిఉత్సవాలు విజయవంతంగా జరిగాయి. శ్రీ ఐ.ఎస్ శర్మ దంపతులు శ్రీయుతులు యన్. శ్రీరామూర్తి, శ్రీ ప్రతాప రామకృష్ణ కుమారి యన్. మీనాక్షి పాటకచేరీ కార్యక్రమాలు నిర్వహించారు.

చాంద్ర విశ్వావసు సం॥ చైత్ర కృష్ణ విదియ తె 4-15 స్వాతి వ 12-41 సా వ 6-32 మొ॥ 8-12 వరకు (శాలివాహన శకము: 27-1-1887) 17-4-1965 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

17-4-1965 శనివారము

పాకిస్తాన్‌తో సంప్రదింపులు

—:o:—

కంజర్‌కోట ప్రాంతమునుండి పాకిస్తాన్ సైన్యాలు వెనుకకు పోనంతవరకు పాకిస్తాన్‌తో కచ్-సింధు సరిహద్దు సంఘటనలను గురించి సంప్రదింపులు సాధ్యముకావని, భారతదేశము సంప్రదింపులకు అంగీకరించదని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి లోకసభలో హర్షధ్వానాలమధ్య ప్రకటించినారు. ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి ప్రకటించిన యీ నిర్ణయము నూటికి నూరుపాళ్లు సమంజసమైనది. ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ప్రకటనకుముందు లోకసభలో మాట్లాడిన అన్ని వర్గాల సభ్యులు కూడ యిదే అభిప్రాయాన్ని వెల్లడించినారు; కంజర్‌కోట ప్రాంతములో దురాక్రమణ కొనసాగినంత కాలము, పాక్ సైన్యాలు అక్కడ నిలచి ఉన్నంతవరకు కచ్-సింధు సరిహద్దు సంఘటనలను గురించి పాకిస్తాన్‌తో సంప్రదింపులు, సంభాషణలు జరుపగూడదన్నది భారత ప్రజల దృఢమైన అభిప్రాయము. ప్రజాభిప్రాయానికి అనుగుణమైన నిర్ణయాన్ని ప్రధానమంత్రిశాస్త్రి ప్రకటించడము సంతోషకరమైన సంగతి. తమ విధి బాధ్యత తమకు తెలుసునని చట్టవ్యతిరేకముగా ఆక్రమించిన ప్రాంతము నుండి వైదొలగజేయడానికి పాకిస్తాన్‌మీద భారతదేశము వొత్తిడి తీసుకరాగలదని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి లోకసభ ప్రకటనలో వివరించినారు.

ఇప్పటివరకు అందిన వార్తలనుబట్టి పాకిస్తాన్ కంజర్‌కోట ప్రాంతమునుండి వైదొలగే సూచనలు కనుపించడములేదు, రెండురోజుల క్రిందట భారత విదేశాంగశాఖ కార్యదర్శి, పాకిస్తాన్ హైకమీషనర్ లమధ్య సంభాషణలు జరిగినవి; పాకిస్తాన్ భారతదేశపు పరతులను అంగీకరించదని కంజర్‌కోట ప్రాంతము తమదేనని పాకిస్తాన్ ప్రభుత్వపు అభిప్రాయమని మొన్నటి సంభాషణలలో పాకిస్తాన్ హైకమీషనరు తెలిపినాడట. పాకిస్తాన్ హైకమీషనరు తెలిపిన సంగతుల ప్రకారము పాకిస్తాన్ ప్రభుత్వానికి శాంతియుత సంప్రదింపులలో విశ్వాసములేదని స్పష్టమగుచున్నది. పాకిస్తాన్ పాలకులకు కావలసినది భారత భూభాగము; యెక్కడ వీలు దొరికితే అక్కడ దురాక్రమణ చేసి భారత భూభాగమును కబళించివేయడము పాకిస్తాన్ విధానము. ఈ విధానములోని భాగముగానే పాకిస్తాన్ సైన్యాలు కచ్-సింధు సరిహద్దులో భారత భూభాగములోనికి చొచ్చుకొని వచ్చినవి; కంజరుకోట మొదలగన భారత భూభాగాలను, స్థావరాలను పాకిస్తాన్ సైన్యాలు దురాక్రమణచేసినవి. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను సభ్యత కలిగిన దేశాలకు ఉండవలసిన నీతి నియమాలను అన్నిటినీ వదిలివేసి భారత భూభాగాలను దురాక్రమణచేయడము; తరువాత ఆ భూభాగాలు తమవేనని దుష్ప్రచారముచేయడము పాకిస్తాన్ పాలకులకు కొత్తకాదు.

మంచిమాటలకు పాకిస్తాన్ యేవిధముగానూ మన భూభాగమునుండి వైదొలగిపోదు; పాకిస్తాన్ దురాక్రమణను ఖాళీచేయలేదని సంప్రదింపులను మానుకొని కూర్చుని సంతృప్తిపడినంతసేపూ ప్రాణ మన కర్తవ్యము పూర్తి కాదు. సంప్రదింపులు సాధ్యముకానప్పుడు యితర విధాల పాకిస్తాన్‌ను బయటికి నెట్టివేయవలసి యుండును. పాకిస్తాన్ రోజుకొక దురాక్రమణ చేయడము మనము నిరసన ప్రకటనలను పంపుచు కూర్చొనడమువలన ప్రయోజనములేదు. కచ్-సింధు సరిహద్దులో యెట్టి పరిస్థితులనయినాతట్టుకొనడానికి మన సైన్యాలు సంసిద్ధముగా ఉన్నవని రక్షణశాఖ మంత్రి శ్రీ చవాన్ లోకసభలో ప్రకటించినారు. పాకిస్తాన్ మన సరిహద్దులోనికి చొచ్చుకొని వచ్చుచు కాల్పులను జరిపితే యెదురు కాల్పులు జరుపడము మాత్రమే మన సైన్యాలు చేయవలసిన పని కాదు. మన భూభాగాలనుండి దురాక్రమణమ ఖాళీ చేయించడానికి మన సైన్యాలను సన్నాహపరచవలసి యుండును; లేకపోయినచో కంజరుకోట వలెనే యితర ప్రాంతాలనుగూడ పాకిస్తాన్ కబళించివేయగలదు.

—....

ఖమ్మంలో సహకార ఉద్యమంపై గోష్ఠి

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చే ప్రారంభం

ఖమ్మం, ఏప్రిల్ 16

ప్రజల ఇబ్బందులను మనం ప్రాథమికలద్వారా, వికేంద్రీకరణ విధానం ద్వారా సహకార సంఘాలద్వారా తీర్చలేకపోతే ఫలితం ఏమిటని మునిసిపల్ పరిపాలనశాఖ మాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇక్కడ అన్నారు.

ఇటీవల ఖమ్మంజిల్లా సహకార గోష్ఠిని మంత్రి ప్రారంభిస్తూ మనము ఊరికే మాటలుచెబితే లాభంలేదని ఉద్యమ ఆశయాలకోసం నిజాయతీగా కృషిచేసే సహకార కార్యకర్తలుంటే సామ్యవాదతరహా సమాజాన్ని సహకార కృషిద్వారా సాగించవచ్చునని అన్నారు.

అంతకుముందు జిల్లాకేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ బి. రామచంద్రయ్య ప్రతినిధులను ఆహ్వానించారు. కేంద్రబ్యాంకును ప్రస్తుతము అప్పుఇచ్చే శక్తి 85 లక్షలేవుండనీ, 75 లక్షలకు పెంచటానికి మంత్రి ప్రయత్నించాలని కోరారు.

తన అధ్యక్షోపన్యాసంలో శ్రీకొండా లక్ష్మణ్ అధికారులు జోక్యము కలుగచేసుకోవటాన్ని విమర్శించారు.

పేదరైతు, వ్యవసాయకూలీకి తినతిండికి ఇబ్బందిపడుతూంటే సామాన్య ప్రజల సంక్షేమంకోసం పనిచేస్తున్నామని అనటంలో అర్థములేదని పార్లమెంటు సభ్యులు శ్రీ కోటపున్నయ్య అన్నారు.

ఇంకా అనేకమంది గోష్ఠిలో పాల్గొన్నారు.

—....

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెటు పరీక్షలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

1962 వ సం. లో జరిగే శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెటు పరీక్షల (వ్రాతమూలక) సవరించబడిన టైమ్ టేబుల్ దిగువ ఇవ్వబడినది:

4-5-65 మైక్రోబయాలజీ. 5-5-65 ప్రజారోగ్య పరిపాలన, 6-5-65 ప్రివెంటివ్ మెడిసిన్ (ప్రథమ చికిత్సతోసహా); 7-5-65 ఎన్‌వరోన్మంటల్ శానిటరీ.

ఉ. 10-00 గంటలనుంచి మ. 1-00 గంటలమధ్య పరీక్షలు జరుగుతాయి. మౌఖిక, ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన సవరించబడిన టైం టేబుల్‌ను తర్వాత ప్రకటించడం జరుగుతుంది. అన్ని సబ్జెక్టులకుచెందిన మౌఖిక, వ్రాతమూలక ప్రాక్టికల్ పరీక్షలు, హైదరాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాలలోను, విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్య కళాశాలలోను, గుంటూరులోని గుంటూరు వైద్యకళాశాలలోనుజరుగుతాయి.

"లోపాలు సరిదిద్దుకుంటే ప్రతిష్ఠ దెబ్బతినదు"

ప్రభుత్వానికి శ్రీ తిమ్మారెడ్డి సలహా: ఆహార ధాన్యాల అధికోత్పత్తి సాధనకు రైతులకు తగు సహాయం అందటంలేదని విమర్శ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16

తగిన మొత్తములో ఎరువులు సకాలంగా సమకూర్చబడితే తప్ప వ్యవసాయదారులు ఆహార ధాన్యోత్పత్తిని అధికం చేయజాలరని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి వక్కాణించారు.

శ్రీ తిమ్మారెడ్డి నిన్న ఉదయం తమ నివాసగృహములో "గోలకొండ పత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ ప్రపంచంలో ఎవరూ ఏ విషయములోను సర్వజ్ఞులు కారనీ, అలాగే ప్రభుత్వం అనుసరించే విధానాలు కూడ కొన్ని సందర్భాలలో అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చునని అలాంటి సందర్భాలలో పొరపాటు అంగీకరించి వాటిని సరిదిద్దుకొనడం విజ్ఞత కాగలదని అభిప్రాయపడినారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి

రైతుకు ముఖ్యముగా నీరు, క్రిమిసంహారక మందులు, మేలిరకపు విత్తనాలు, ఎరువులు అవసరమనీ కొరత లేకుండా అవి సమకూర్చబడితే ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెద్ద మొత్తంలో అధికంచేయగల అవకాశాలు ఉన్నవని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

"కొన్ని జిల్లాలో రెండు పంటలకూ సమృద్ధిగా నీరుఉంది. మేలిరకపు విత్తనాలుకూడ రైతులు సమకూర్చుకొనగలుగుతారు. వారు ఇబ్బంది పడుతున్నది కేవలం ఎరువుకొరకే. ప్రస్తుతము సరఫరా చేయబడుతున్న ఎరువులు కేవలం పైరు ప్రాణంపోసుకునేందుకు మాత్రమే సరిపడినంతగా ఉంది. పొలాలు బలాన్ని పుంజుకొని అధిక ఫలసాయం యివ్వాలంటే ఎరువులు పెద్ద మొత్తములో అవసరం.

దిగుమతి విధానం

"మనం విదేశాలనుండి పెద్దమొత్తంలో ఆహారధాన్యాలు దిగుమతి చేసుకొంటున్నాం సుదీర్ఘకాలం వాటిని గోదాములలో నిల్వఉంచి ఆ తరువాత యెప్పుడో ప్రజలకు అందిస్తున్నాం. అప్పటికల్లా వాటిలో విటమిన్‌లు చనిపోయి బలవర్ధక ఆహారం నిరర్థక ఆహారముగా మారుతుంది. ఈ బియ్యంతో అన్నమువండితే అది గటకగా తయారౌతుంది. అందువలన ధాన్యాలు దిగుమతిచేసుకొని నిల్వఉంచే పద్ధతికి మనం స్వస్తిచెప్పి వాటిబదులు ఎరువులు దిగుమతి చేసుకొని రైతులకు పంపకంచేస్తే దీనివల్ల తక్షణ ఫలితం లభించే అవకాశం వున్నది. మనది వ్యవసాయ రాష్ట్రం 80 లక్షల ఎకరాలభూమి ఈరాష్ట్రములో సాగుఅవుతున్నది. ఎకరానికి ఒక బస్తా ఎరువు అదనముగా వేసినప్పటికీ సునాయాసముగా 5, 6 లక్షలటన్నుల ఆహారధాన్యాలు అధికంగా ఉత్పత్తి చేయగలుగుతాం.

"ఎరువుల పంపకం విధానం సంతృప్తికరంగా లేదనే విమర్శ రాష్ట్రములో సర్వత్రా సర్వత్రా వినిపిస్తున్నది. ఇది సకాలము రైతుకు అందటము లేదు. తీరా కాలం నెత్తిమీదికి వచ్చిన తరువాత ఇవి రైతుకు అందితే ఆర్థిక ఇబ్బందువల్ల రెండవపంటకు ఆ ఎరువు నిల్వ ఉంచుకునే స్థోమతు అతనికి లేదు. అందువలన దానికి అలుపులు, సులుపులకయినా ఏ వ్యాపారికో అమ్ముకొనాడు. అరునెలలు నిల్వ ఉంచాలంటే వ్యాపారి తనపెట్టుబడికి వడ్డీ కడతాడు తిరిగి మళ్ళీ సీజన్ ఈ ఎరువునే రైతులకు అమ్మి అతను అధికధనం పొందుతాడు ఇదీ జరుగుతున్న పద్ధతి.

వ్యవసాయ ఋణాలు

"వ్యవసాయ ఋణాలు కూడ రైతుకు సకాలములో అందటం లేదు. ఈ ఋణం పొందటానికి అతను ఎన్నో షరతులను పూరించి అన్ని అవరోధాలను అధిగమించి తీరా డబ్బుచేతికి తీసుకునేసరికి రుతువు కాస్తా గడిచిపోతుంది. అతను ఆ సొమ్ముపై ఖాతీదారుకో చెల్లిస్తాడు. అందువలన ఈ విషయములో కూడ ప్రస్తుతం అచరించబడుతున్న పద్ధతులకు స్వస్తిచెప్పి చురుకన మార్గములో స్టాంపు కాయితాలు లేకుండా మామూలు పద్ధతిలో సహకార సంఘాలకు తన భూమిని తనఖా పెట్టితే తక్షణం రైతుకు అప్పు దొరికే పరిస్థితి ఏర్పడాలెనని నేను కోరుతున్నాను. అలాచేసి, ఏలారైతు 'ఇంత' మొత్తమువరకు ఋణం తీసుకొనవచ్చునని నిర్ధారణచేస్తే ఆసొమ్ము నుండి అతడు దుక్కి దున్నేటప్పుడు కొంత విత్తనాలు నాటు కూళ్ళ సమయములో మరికొంత, మిగతా అవసరమునది కోత మార్చిదికాలములో తీసుకుంటాడు. అంతేకాక ఈ అప్పు పొందే సదుపాయం ప్రతి రైతుకు కల్పించాలి.

"నా సూచనలు కొందరు అపార్థం చేసుకొని ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎవరినీ విమర్శించడం నా ఉద్దేశ్యం కాదు. సంతృప్తికరముగాలేనటువంటి పరిపాలనా పద్ధతులు కొన్నింటిని సవరించు కొనవలెననేదే నిర్మాణాత్మకంగా నేను చేసే సూచన. ప్రజ్ఞత పరిస్థితులలో అదే కాంగ్రెస్ కార్యకర్తల కర్తవ్యం. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాలనాపద్ధతులను సరిదిద్దుకొనటం అసమంజసము కాజాలదు. పొరపాటు జరిగితే అంగీకరించటమే విజ్ఞత.

"ప్రభుత్వం, సంస్థ చేస్తున్న అభ్యుదయ కార్యక్రమాలపాలను ప్రజలకు తెలియజెప్పి, ప్రభుత్వం యెదుర్కొంటున్న సాధకబాధకాలను గురించికూడ వారు అవగాహనచేస్తూ ప్రతిపక్షపార్టీలకు విమర్శలను ఖండించే కాంగ్రెస్ కార్యకర్తలు నిర్మాణాత్మక ధోరణిలో ప్రభుత్వాన్ని విమర్శించడం అనుచితం కాజాలదు. అని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

బావులకు సబ్సిడీ

బావుల సబ్సిడీ ధనవంతులకే దూరమౌతున్నదనే విమర్శకు మీసమాధానమేమిటని ప్రశ్నించగా, ప్రభుత్వము ఇచ్చే కొద్దిపాటి మొత్తంతో పేద ప్రజలకు బావులు త్రవ్వకం పని సాధ్యము కాదనీ, ధనవంతులు తమ స్వంతంగా తగిన మొత్తం వెచ్చించే స్థోమతు కలిగి యుండటాన తక్షణ ఫలితం లభించే అవకాశం ఉన్నదని శ్రీ రెడ్డి అన్నారు.

బావుల త్రవ్వకానికి లభించే సహాయము ధనవంతులే కాంక్షించే పేద రైతుల గతేమిటని మీరు భావిస్తున్నారని ప్రశ్నించగా అసలు ఈ విధానమే పూర్తిగా మారాలని తాము అభిలషిస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

దేశ ప్రయోజనందృష్ట్యా అత్యధిక ప్రాధాన్యతతో అధికోత్పత్తిని సాధించాలని మనం సంకల్పించాము కనుక అందుకు అనుకూల పరిస్థితులను కల్పించడంలో కూడ ప్రభుత్వం ప్రధాన పాత్ర వహించాలి. ఏయే ప్రాంతాలలో నీరు సమకూరితే అధికంగా పంటలువండే అవకాశం ఉంటుందో తనిఖీ చేసి ఆయా ప్రాంతాలలో ప్రభుత్వమే నూతులను త్రవ్వించాలి. అప్పుడు ఈ ధన దుర్వినియోగం ప్రస్తావనకురాదు. అయితే, అతరువాత కూడ కొన్ని యిబ్బందులు ఉన్నై. అందువలన అంతటతో ప్రభుత్వం బాధ్యత తీరదు.

"ఉదాహరణకు గుంటూరు, పశ్చిమ గోదావరి మరికొన్ని జిల్లాల్లో రు. 250 ఖర్చు పెడితే చాలు గొట్టపుబావులను సునాయాసంగా నిర్మించవచ్చు కానీ వాటికి ఆయిల్, లేక ఎలక్ట్రిక్ ఇంజన్‌లు, పంపుసెట్లు అవసరం ఉంటై. వాటిని సామాన్య రైతు కొనుగోలు చేయగల స్థితిలో ఉండడు కాబట్టి, అధికాహారోత్పత్తి ధ్యేయసాధన సఫలీకృతం కావాలన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమే ఈ పరికరాలను కూడ రైతులకు సమకూర్చాలి.

ప్రభుత్వ బాధ్యత

ప్రభుత్వం బావులు త్రవ్విస్తే తీరా నీరు పడకపోతే పెట్టుబడి దుర్వ్యయం కాదా? అనే అనుమానాన్ని కొందరు వ్యక్తపరిచారు. అయితే, ప్రభుత్వమే అలా జంకితే మరి వ్యక్తుల గతేమి కాను. అదేనేను ప్రశ్నించాను.

హైదరాబాదు జిల్లా కాంగ్రెసు రాజకీయసభలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

హైదరాబాదు జిల్లా కాంగ్రెసు రాజకీయ మహాసభలు మేడ్చల్‌లో ఏప్రిల్ 26, 27 తేదీల్లో జరుగుతాయి.

శ్రీ కిషన్‌రావు అధ్యక్షులుగా ఒక ఆహ్వాన సంఘము ఏర్పడింది. వెయ్యిమంది ప్రతినిధులు హాజరవుతారని భావించబడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి ఈ సభలకు హాజరవుతారు.

—

శ్రీ వేంకటరమణ కాలనీలో శ్రీరామనవమి మహోత్సవములు

హైదరాబాద్, ఏప్రిల్ 16

హైదరాబాదునందలి శ్రీ వేంకటరమణ కాలనీలో ఏప్రిల్ 10,11,12 తేదీలలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవములు వైభవోపేతముగా జరుపబడినవి. నవమిరోజు ఉదయము అంకురారోపణముతో కార్యక్రమము ప్రారంభమైనది. ఆరోజు మధ్యాహ్నం శ్రీ సీతారామ కళ్యాణము, సాయంత్రము సహస్రనామార్చన, రాత్రి శ్రీ దర్బారు వెంకట సుబ్బయ్య భాగవతార్‌గారిచే 'శ్రీ సీతారామ కళ్యాణము' హరికథా కాలక్షేపము జరుపబడినది. రెండవ, మూడవ రోజులలో ప్రాతఃకాల సంధ్యా సమయములందు సహస్రనామార్చనలు, అకుపూజ, రాత్రులందు శ్రీ పంచాగ్నుల విశ్వనాథశర్మ. శ్రీ నౌడూరి విశ్వనాథము గారలచే క్రమంగా 'భక్తరామదాసు', 'హనుమత్సత్యాగ్రహము' హరికథా కాలక్షేపములు జరుపబడినవి.

మూడవ రోజు పవళింపు సేవతో కార్యక్రమము ముగిసింది. ఈ ఉత్సవములను విజయవంతంగా జరుపుటకు నిర్విరామమైన కృషి సలిపిన శ్రీ పి. సూర్యనారాయణమూర్తి, శ్రీ జి. పూర్ణచంద్రరావు, శ్రీ శంకరరావు, గారలు. సాయపడిన యితర భక్తులు అభినందనీయులు.

కంజర్‌కోట కూడా పాకిస్తాన్ దేనట!

—శ్రీ అయూబ్ ప్రభుత్వం కొత్తవివాదం

కరాచీ, ఏప్రిల్ 16

కంజర్‌కోట భారతభూభాగంలోనే వుందని భారత ప్రభుత్వం చేసిన వాదనను పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యాలయం నిరాకరించింది.

కంజర్‌కోట పాకిస్తాన్ భూభాగంలోనే వుందని, అక్కడ సైనిక గస్తీ కేంద్రాలను ఉపసంహరించబోనని భారతదేశం అనటములో అర్థములేదని ఆ ప్రకటనలో వుంది.

భారత సైనిక దళాలు పాకిస్తాన్ శ్రేణుల వెనుకకు చొచ్చుకొని వచ్చి 4వ తేదీరాత్రి డింగ్‌అనే గ్రామానికి వాయవ్యంగా ఒక కేంద్రాన్ని నెలకొల్పటంవల్ల ఈ ప్రాంతములో ఘర్షణలు ప్రారంభమయ్యాయని పాకిస్తాన్ ఆరోపించింది.

బలవంతముగా ఈ సమస్యను పరిష్కరించటానికి భారత దేశం పూనుకొన్నదని, ఇరుపక్షాలలో రక్తపాతం జరిగి, ఉభయదేశాలమధ్య సంబంధాలు ప్రమాదకరంగా ఉండేస్థాయికి చేరుకొనటానికి భారతదేశమే కారణమని ఆ ప్రకటనలో నిందారోపణ చేశారు.

పై పరీక్షలలో పాల్గొనే అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లను పరీక్షల తేదీకి 8 రోజులు ముందుగా హైదరాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాల సోషల్, ప్రివెంటివ్ మెడిసిన్ శాఖ నోటీసుబోర్డుపైన విశాఖపట్నంలోని ఆంధ్రవైద్య కళాశాల, గుంటూరులోని గుంటూరు వైద్య కళాశాల నోటీసు బోర్డులపైన అంటిస్తారు.

భువనగిరి మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ లక్ష్మారెడ్డి ఎన్నిక

భువనగిరి, ఏప్రిల్ 16

ఈనెల 12న భువనగిరి గంజ్‌మార్కెట్ కార్యాలయ ఆవరణలో శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి అధ్యక్షతన గంజ్ మార్కెట్ కమిటీ సభ్యుల అధ్యక్షుని ఎన్నికల సమావేశం జరిగింది. ఈసమావేశానికి డిప్టీ డైరెక్టర్ వక్రపాణి మార్కెటు సూపర్‌వైజర్ హాజరయినారు. మార్కెటు కమిటీ అధ్యక్షులుగా శ్రీపురుషోత్తమరెడ్డిని ఏకగ్రీవముగా ఎన్నికచేసిరి. తర్వాత శ్రీలక్ష్మారెడ్డి మాతన అధ్యక్షుని పుష్పమాలాలంకృతుల చేసిరి. భువనగిరిమార్కెట్ సిబ్బంది మరియు డైరెక్టర్లు, వ్యాపారులు పరస్పర సహాయముతో మార్కెట్ వ్యవహారాలను ఏలోటులేకుండా నడిపించుకోవటం జరిగింది. వ్యాపారుల సహాయంతో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మహాసభ ఇచ్చట జరిగినది. ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ మార్కెటు ఛేంబర్ కూడా స్థాపించుటకు ఈసమావేశం చాలావరకు దోహదముచేసినది. తర్వాత శ్రీరంగవీరయ్య సమాప్తం గావించారు.

కోమ ఆశ్రమ స్కూలుకు ప్రభుత్వ గ్రాంటు, విరాళం

రామన్నగూడెం, ఏప్రిల్ 16

శ్రీ ఏజన్సీ సేవాసంఘం కమిటీచే 2 సంవత్సరాలనుంచి నిర్వహించబడుచున్న "రాజేంద్రప్రసాద్ రిసిడెన్షియల్ ఆశ్రమ స్కూలు "యొక్క "దక్కన్ భాషాత్రైబల్ హాస్టలు" లోని 24 కోయ బాలబాలికల భోజన నిర్వహణకుగాను 1964-65 నకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖవారు రూ 2000 గ్రాంటు మంజూరుచేశారు. ఈ సంఘమువారిచే నిర్వహించుచున్న లైబ్రరీ, వైద్యశాల, స్కూలు, హాస్టలు, వార్డెన్, మహిళామండలి, యువజనసమితి, తదితర కార్యక్రమాలకు 64-65నకు మొత్తం రూ. 10284-08 ల ఖర్చుఅయ్యాయి. విజయవంతముగా దినదినాభివృద్ధి చెందుచున్న యీ గిరిజనస్థకు చాతలు విరివిగా సహాయం చేయాలనీ వ్యవస్థాపక్ శ్రీ స్వామి. సత్యానంద జస్టిస్ చేస్తున్నారు.

—....

మైసూర్, మరాఠీ చరిత్ర ఫ్రెంచి గ్రంథాల నుండి ఆంగ్లానికి అనువాదం

బొంబాయి, ఏప్రిల్ 16

మహారాష్ట్ర, మైసూర్ రాష్ట్రాల చరిత్రను తెలియజేసే కొన్ని గ్రంథాలను ఫ్రెంచి భాషనుంచి ఆంగ్లము, మరాఠీభాషలలోనికి అనువదించవలయాలని బొంబాయి విశ్వవిద్యాలయము వారు యోచిస్తున్నారు.

ఈగ్రంథాలు ప్యారిస్‌లోని ఫ్రెంచి పురాతన గ్రంథాలయంలో పదిలంగా ఉంచబడినవి. అనువాద కార్యక్రమానికి ఖర్చులకింద 50 వేల రూపాయలు మంజూరుకు సంబంధించిన అంశం ఒకటి ఈనెల 30వ తేదీన బొంబాయి యూనివర్సిటీ సెనేటుచర్చించనున్న అజెండాలో ఉన్నది.

సారస్వత పరిషత్తు పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

ఆంధ్ర సారస్వత పరిషత్తు-హైదరాబాదు ఆధ్వర్యాన 1965ఫిబ్రవరి 6,7, 8 తేదీలలో జరిగిన పరిషత్తు ప్రాథమిక, ప్రవేశ, విశారద-పూర్వోత్తర భాగముల పరీక్షాఫలితాలు పరిషత్తు కార్యదర్శి విడుదల చేశారు.

ప్రాథమిక పరీక్ష

ప్రథమశ్రేణిలో ప్రథములు:-సంకా ధనలక్ష్మి ఆ.వ సంఖ్య 682, తెనాలి శేషాద్రి ద్వితీయులు:- గుముడాల బాలయ్యగౌడు, 145 మూసాపేట తృతీయులు:- బుస్సా సుదర్శనము, 896 మద్దూరు.

ప్రథమశ్రేణి:-5 18 27 32 34 69 85 140 41 44 45 62 64 70 74 76 77 80 82 83 86 88 89 90 91 93 94 201 3 4 9 11 76 91 97 329 68 88 94 96 97 98 99 402 4 27 29 37 40 43 82 85 98 539 40 43 48 80 87 97 98 602 3 4 8 9 10 20 32 59 76 78 82 83 84 87 88 702 4 14 22 31 39 53 76 81 83 84 87 88 96 815 20 39 41 43.

ద్వితీయశ్రేణి - 1 2 28 33 41 70 87 102 7 56 71 72 73 75 92 95 96 98 200 2 5 6 13 19 27 84 98 306 7 21 33 69 81 86 91 92 403 5 8 10 11 12 16 21 30 31 36 39 41 45 86 93 505 7 8 19 21 30 33 36 44 49 53 55 61 76 79 83 85 90 91 92 96 605 11 15 22 23 24 25 31 37 41 51 61 62 68 70 85 86 89 92 706 7 8 10 13 20 21 23 24 25 38 40 43 44 51 52 56 75 77 78 80 82 86 89 90 94 95 814 24 35.

తృతీయశ్రేణి:- 14 15 46 55 62 74 80 81 90 91 92 93 94 96 97 98 100

వరదలపై రిపోర్టు గడువు పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రలో వరదల నివారణ చర్యలను సూచించే దుకు ని య మిం చిన కమిటీ రిపోర్టు అందచేయటానికి గడువును జూన్ 30 వరకు భారత ప్రభుత్వం పొడిగించింది.

గత సంవత్సరం భారీ వర్షాల ఫలితంగా ఏర్పడిన వరదల దృష్ట్యా భారత ప్రభుత్వం శ్రీ మి ఠా ఆధ్యక్షతన ఒక కమిటీని నియమించిన విషయము, ఆ కమిటీ రాష్ట్రములో విస్తృతంగా పర్యటించినవిషయం పాఠకులకు విదితమే

దివాన్ దేవిడి వద్ద

18-4-65 ఆదివారం

ఉ॥ 10-0 గం॥ వేలం

పెద్ద మొత్తములో గల రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, జి కే షీట్స్ బరన్ నీమ్స్, పాబాద్ రాళ్ళు, విప్పదీయబడిన భవనముల నిర్మాణపు వస్తువులు పర్నిచర్, ప్రాకరీ, డ్యూరీలు సైకిళ్ళు, వంకాలు, ఎలక్ట్రిక్ పెడరల్ ఫ్యాన్లు, వాటర్ మేకింగ్ మిషన్, మరియు ఒక వాన్‌గార్డు మోటార్ కార్, మోడల్ 1949 మంచిస్థితిలో ఉన్నది మరియు అనేక గృహోపయోగకరమైన వస్తువులు గలవు.

17-4-65 శనివారం తనిఖీ.

జె మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైదరాబాద్-2. ఆంధ్ర.
ఫోన్: 44111.

సంఘ విద్రోహుల పట్ల పోలీసుల ఉదాసీనత

నాగర్‌కర్నూలు మండల కాంగ్రెస్ విమర్శ

నాగర్‌కర్నూలు, ఏప్రిల్ 16

నాగర్‌కర్నూల్ మండల కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఈనెల 1 వతేదీన మండల కాంగ్రెసు కమిటి కార్యాలయములో శ్రీ ఆర్. సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగినది. ఇందులో దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోది పబడినవి.

నాగర్‌కర్నూల్ తాలూకాలోని నిరసనవాడ మాదేపల్లి, వట్టిపల్లి గ్రామాదులలో అచ్చటి అసాంఘీకశక్తులు జరిపియున్న అరాచక చర్యలు సంబంధ పోలీసు అధికారులు సకాలమున సక్రమ పరిశోధన జరిపి తగు శాసన బద్ధమగు చర్యలు గైకొన జాలనందులకు నిరసిస్తూ జిల్లా స్థాయి అధికారులు ఈ వ్యవహారములనుతుణ్ణంగా పరిశీలించి నేరస్థులను శిక్షింపవలసినదని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించనైనది.

నాగర్‌కర్నూలులోని గోపాల్ పేట, మాదేపల్లి, తిమ్మాజిపేట గ్రామాదుల గూమాస్త పట్వారీలు అవినీతి అక్రమములనుసరించి ఆయా గ్రామాదులలో రైతులు, తదితర ప్రజలు గత 4,5 సంవత్సరములనుండి సంబంధ గ్రామాధికారులకు తెలియ పరచుచున్నప్పటికి, ఈ గుమాస్తాపట్వారీలను తొలగించి వారిస్థానే తదితర సముచిత వ్యక్తులను నియమించాలని కోరటం జరిగింది.

నాగర్‌కర్నూలు మరియు బిజినపల్లి వంశాయతీ సమితుల కార్యా నిర్వహణలో మండల కాంగ్రెసుఅధ్యక్షులను తదితర కార్యశీల సభ్యులను సంపూర్ణముగా నిర్లక్ష్యము చేయబడుచున్నది. ఇందునుంచి ప్రజా నీరములో కాంగ్రెసు ప్రతిష్ఠ సన్నగిల్లుచున్నది. సమితిస్థాయి కాంగ్రెసు పార్టీ సమావేశములకు మండలాధ్యక్షులు తదితర కార్యశీల సభ్యులను ఆహ్వానించివారి సలహా సంప త్తిని పొందుటకుగాను వెంటనే ఆదేశించవలసినదని జిల్లా మరియు రాష్ట్రకాంగ్రెసు సంఘములను కోరటం జరిగింది.

ఆబ్కారి ముస్తాజర్లు నాగర్‌కర్నూల్ తాలూకా మద్యములలో మత్తు నిమిత్తం విషపూరితముచేసి అమ్మడమువలన ప్రజా ఆరోగ్యము విపరీతముగా క్షీణించి నానారోగములకు బారితీయుచున్నది, కల్లు విక్రయ ధర తగ్గించు విషయములో ప్రభుత్వము వెంటనే తగుచర్యగైకొని ప్రజల ఆర్థిక యిబ్బందినుండి మరియు ప్రజలఆరోగ్యమును కాపాడవలయునని కోరుతూ ఏకగ్రీవముగా తీర్మానించనయినది.

నాగర్‌కర్నూలు తాలూకాలోని హరిజనులు తదితర పీద ప్రజలు పెట్టుకొనియున్న దాదాపు రెండు వేలాదాపునీ అర్జీలు ప్రస్తుతము తహశీలు విచారణలో యున్నవి, ఈ కేసులకు సంబంధించినంతవరకుయిదివరలో అనగా 1955 మరియు 1959 సం॥లలో సమర్పించియున్న డాక్యుమెంటరీ సాక్ష్యం అర్జీలతో సహా మాయమైనందులకు మరియు యిదే ప్రకారం హరిజనుల గృహ నిర్మాణముల కొరకయి జరుపబడుచున్న (47) గ్రామాదుల స్థల సేకరణ కేసులను గత 10 సంవత్సరముల నుండి పరిష్కరించనందులకుపై సమావేశము అసంతృప్తిని ప్రకటించినది, ఈ విషయమై వెంటనే తగు చర్య గైకొనవలసినదని ప్రభుత్వమును కోరారు.

దేశంలో మరిన్ని గృహాల నిర్మాణం

లోకసభలో శ్రీ టి. టి. కె. ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దేశంలో మరిన్ని గృహాల నిర్మాణానికి గాను ఈ సంవత్సరం లోపలనే చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కె. లోకసభలో ఒక ప్రశ్నకుజవాబిస్తూ అన్నారు.

ఈ విషయంలో గృహనిర్మాణశాఖ మంత్రితో తాను సంప్రదింపులు జరుపనున్నానని తెలియజేశారు.

జూదంకేసు కొట్టివేస్తూ నగర మేజిస్ట్రేటు తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 16

లేగంబజారులో ఉన్న యునైటెడ్ ఫ్రిడ్జి అండ్ బిలియర్డ్సుక్లబ్బు, జూదం చట్టం క్రిందకు వస్తుందని నిరూపించలేకపోవటంవల్ల 27 మందిమీద కేసును కడప సిటీ మేజిస్ట్రేటు కొట్టివేశారు.

ఈక్లబ్బుమీద పోలీసులు దాడి చేసి కేసుపెట్టారు.

పోలీసులు స్వాధీనం చేసుకొన్న డబ్బు, యితర వస్తువులు తిరిగి ఇచ్చివేయమని కోర్టులు జారీ చేయబడ్డాయి.



హైదరాబాద్-ఎ

ఆదివారం ఏప్రిల్ 18 (405.4 మీ.)

ఉ॥ 6-30 సుప్రభాతం శాస్త్రీయ కార్యక్రమ వివరణ. 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనము (భక్తిపాటలు) 7-30 అమరవాణి 7-45 తస్సదుక్ హుస్సేన్: ఖయాల్ 8-00 ఆం-వా, 8-15 ఈస్టర్ పాటలు 8-30 మరాటీ శ్రోతలకు, 9-30 కన్నడ శ్రోతలకు, 10-00 సర్గం.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 తరుణభారతి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వ్రస్తుతాంశము, 6-20 హైదరాబాద్ వివరి, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వివరి, 7-30 నగరవాణి నగర శ్రోతలకు, 8-10 విరామసంగీతం, 8-15 చిత్రసీమ, 8-45 ముడుపుచెల్లిస్తేనే లాభతృష్ణగల వ్యాపారి ప్రసంగము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 దశమ ఆకాశవాణి సాహిత్య సమారోహ్ (ఉర్దూ).

హైదరాబాద్-బి

89.42 మీ

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె, 8-00 హైదరాబాద్ ఎ వరె, 8-30 ఎన్. ఎస్. శ్రీనివాసన్: వేణువు మారెళ్ళ శేషవరావు: వయొలిన్ ఎస్. వి. శర్మ: మృదంగం.

42.02 మీ

(హైదరాబాదు మాత్రమే)

మ॥ 2.10 టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యము,

60.12 మీ

సా॥ 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్య గోష్ఠి, 9-30 దశమ ఆకాశవాణి సాహిత్య సమారోహ్ (తెలుగు), 10-30 హైదరాబాద్ ఎ వరె.

విజయవాడ

867.1 మీ

ఉ॥6-30 సుప్రభాతం 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: దేవరనామ్యోతి, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-45 సుబద్ధ సంగీత్. 8-00 ఆం-వా 8-15 పాంజలి, 8-30 పాలెల్లి, మ॥ 12-30 కె. శరీన్ కుమారి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 3-00 తరుణభారతి.

సా॥6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వ్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము జావగారి కబుర్లు, 7-30 ఫిల్మ్ సంగీతము, 7-45 దత్తాడ పాండురంగరాజు: వయొలిన్ జి. షణ్ముఖానందం: మృదంగము, 9-00 ఆం-వా, 9-25 విరామ సంగీతం, 9-30 ఆకాశవాణి సాహిత్య సమారోహ్ (హైద్రాబాదు నుండిరికే).

వాడకందార్ల సహకార సంఘాల ప్రగతి

దేశంలో వాడకందార్ల సహకార సంఘాల అభివృద్ధిపట్ల పత్రికలూ, ప్రజలూ ఎంతో ఆసక్తిని ప్రదర్శించడము సహజమే. ధరల పెరుగుదలను అరికట్టడంలోనూ, నిత్యావసర వస్తువులను సరసమయిన ధరలకు అందజేయడంలోనూ వాడకందార్ల సహకార సంఘాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన తొలి రోజుల్లో, దేశవ్యాప్తంగా వాడకందార్ల సహకార సంఘాలను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంలో యీ సహకారోద్యమ రంగానికి ఎనలేని చేయూత లభించింది. ఇంతవరకూ దేశములో 222 టోకు వ్యాపార సహకార సంఘాలూ, 8,887 ప్రాథమిక సహకార సంఘాలూ నెలకొల్పబడి పని చేస్తున్నాయి. టోకు వ్యాపార సహకార సంఘాల వ్యాపారం క్రమాభివృద్ధి చెందుతోంది. 19.8 డిసెంబరులో వాటి వ్యాపారం రూ 2 కోట్ల విలువయినదికాగా, 1964 డిసెంబరులో అది రూ. 8.80 కోట్లకు పెరిగింది.

చక్కెర పంపిణీ

చక్కెర సమాజంలో అన్ని వర్గాలకూ న్యాయమయిన రీతిలో పంపిణీ అయ్యేందుకు వీలుగా, పట్టణాల చక్కెర కోటాలో కనీసం సగభాగం పంపిణీ బాధ్యతను టోకు వ్యాపార సహకార సంఘాలకు అప్పగించాలని కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ సూచించింది. మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, గుజరాత్ రాష్ట్రాలలో వాడకందార్ల సహకార సంఘాలు చక్కెరపంపిణీ రంగాలలో గణనీయమైన కృషి సాగిస్తున్నాయి. హైదరాబాదు నగరపు చక్కెర కోటానూ పూర్తిగానూ జిల్లా ప్రధానకేంద్రాల చక్కెర కోటాలో సగభాగాన్నీ వాడకందార్ల సహకార సంఘాల చేత పంపిణీ చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. కాగా రాజధాని అయిన భువనేశ్వర్ చక్కెర కోటాలో సగభాగాన్ని ఒరిస్సా ప్రభుత్వం స్థానిక టోకు వ్యాపార సహకార సంఘానికే పంపిణీ చేయిస్తోంది. ఇట్టి చర్యలనే తీసుకోవచ్చనీ యితర రాష్ట్రాలను కూడా కోరవలసియున్నది.

ధాన్యపు ధరలు

కొన్ని ప్రాంతాలలో చట్టరీత్యా ఆహార ధాన్యాల రేషనింగ్ ప్రవేశపెట్టడంలో సహకార సంఘాలకుచౌక డిపోలను కేటాయిస్తున్నారు, చౌక డిపోలను కేటాయించడంలో సహకార సంఘాలకు ప్రాధాన్య మిచ్చేందుకు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ అంగీకరించింది. అయితే, ఆహార ధాన్యాలకు గరిష్ట ధరలను నిర్ణయించడంతో చాలినంతగా ఆహారధాన్యాలను కొనుగోలు చేయడం వాడకందార్ల సహకార సంఘాలకు కష్టమవుతోంది, ఈ యిబ్బందినితొలగించేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయి. డాల్డా టూత్ పేస్టు వంటి నిత్యావసర వస్తువుల అమ్మకంపై కూడా వాడకందార్ల సహకారసంఘాల విజయం ఆధారపడివుంటుంది. వీటిని వాడకందార్ల సహకార సంఘాలకు సూటిగా సరఫరా చేయవలసిందని ఉత్పత్తి దార్లను కోరడమయింది. అందుకు వారు అంగీకరించారు. ఇండియన్ అయిల్ కంపెనీ కూడా కిరసనాయిలు పంపిణీ బాధ్యతను టోకు వ్యాపార సహకార సంఘాలకు అప్పగించింది.

వస్త్ర వ్యాపారం

టోకు వ్యాపార సహకార సంఘాలలో పెచ్చుభాగం యింకా వస్త్రాల వ్యాపారం ప్రారంభించలేదు అయితే అవుళి మిల్లుల ఉత్పత్తిలో నూటికి పదివంతులను వాడకందార్ల సహకార సంఘాలకు కేటాయించేందుకు ఏర్పాట్లు జరిగాయి, భారీ యెత్తున వస్త్ర వ్యాపారాన్నికూడా టోకు వ్యాపార సహకార సంఘాలు నిర్వహించేందుకు వీలుగా తగు చర్యలు తీసుకోబడుతున్నాయి.

రూ. 25 లక్షల విలువయిన సరుకులను దిగుమతి చేసుకునేందుకు ప్రస్తుత దిగుమతి వ్యాపార విధానము క్రింద టోకు వ్యాపార సహకార సంఘాలకు అనుమతి యివ్వబడింది. అయితే యీ సంఘాలు దీనిని పూర్తిగా వినియోగించుకోవడం లేదు. వాడకందార్ల సహకార సంఘాలు తమ దిగుమతి కోటాను పూర్తిగా వినియోగించుకునేటట్లు చూచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

రంగంలో యిరివరకే పాదువారి పోయివున్న ప్రైవేట్ వ్యాపారుల పోటీకి తట్టుకుంటూ వాడకందార్ల సహకార సంఘాలు ప్రగతిని సాధించడము అంత తేలికకాదు. అందుకే, ప్రభుత్వం వాటికి సర్వవిధాల సహాయపడుతోంది. వాడకందార్ల సహకార సంఘాలను శాశ్వత ప్రాతిపదిక పై నెలకొల్పాలని లక్ష్యం అందువల్ల కంట్రోలు విధించిన సరుకుల వ్యాపారమేగాక, అన్ని వస్తువుల వ్యాపారాన్నీ సహకార సంఘాలు చేపట్టి సాగించడం అవసరం అప్పుడే అవి ఉత్తమ ఫలితాలనిస్తాయి.

శ్రీశైలం వద్ద యాత్రిక విశ్రాంతి గృహం

(గోలకొండ పత్రిక విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 16

శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు ఎడమవైపున యాత్రికులకు విశ్రాంతి గృహాన్ని నిర్మించేందుకు తగినధరం వాల్గవ ప్రణాళికలో టాయించినట్లు రాష్ట్రసమాచార డైరెక్టరు శ్రీ రామచంద్రరావు ఇటీవల స్థానిక ప్రభుత్వ అతిథి గృహం దగ్గర పత్రికా ప్రతినిధులకు తెల్పారు.

అంతేగాకుండా మంత్రాలయంలో కూడా యాత్రికులకు విశ్రాంతిగృహాన్ని నిర్మిస్తామన్నారు, ప్రతిజిల్లా సమాచార కేంద్రాలతో అయా జిల్లాలోని ముఖ్యవిషయాలను, చూడవలసిన ప్రదేశాల చిత్రాలను ఆ మ్మేందుకు ఏర్పాటు చేస్తానన్నట్లు కూడా డైరెక్టరు తెల్పారు.

కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్

ఫోన్. నెం. 42262

16-4-1965

	రు.	న.	రు.	న.
తెల్లజొన్నలు	71	50	76	00
చట్టి జొన్నలు	64	00	66	00
పచ్చజొన్నలు	55	50	6[illegible]	00
మొక్కజొన్నలు	48	00	50	00
పసుపు	180	00	182	00
కందులు పెద్దవి	85	00	92	00
" యోరవి	73	00	77	00
పెసలు	87	00	97	00
మినుములు	68	00	70	00
శనగలు	122	00	124	00
ఉలవలు	55	00	58	00
తెల్లము	40	00	50	00
మిర్చి	150	00	195	00
అముదాలు	75	00	77	00
చింతపండు	140	00	185	00
ఉల్లిగడ్డ	10	00	15	50
బర్మీబోరుములు	186	00	140	00
మచ్చులు	140	00	185	00
కుసుమలు	71	00	72	00
ఆవాలుదొడ్డువి			182	00
పత్తి గింజలు	51	00	52	00
ఇలాతిపల్లు పెద్ద	135	0	140	00
యిలాతికాయ	90	00	95	00
పెద్దకందిపప్పు	118	00	120	00
చిన్న కందిపప్పు	105	00	108	00
మినుపపప్పు	86	00	90	00
పెసరపప్పు	120	00	122	00
సెనగపప్పు	145	00	148	00
సిరిసెనగపప్పు	105	00	108	00
ధనియాలు	167	00	180	00
మెంతులు			66	00
ఎల్లిగడ్డ	50	00	88	000
పల్లినూనె			22	75
సన్న ఆవాలు	165	00		
చట్టి జొన్నలు	57	00	59	00
ఎర్ర జొన్నలు			89	00
మక్క జొన్నలు	48	00	50	00
ఇలాదిపల్లు పెద్దది	135	00	140	00
తవుడు	24	75		
నోమ	70	00	80	00
ఉలవలు	49	00	50	00
తైదలు	60	00	64	00
పల్లికాయలు	90	00	95	00
అనుములు	68	00		
కల్నిపిలు తెల్లవి	26	00	68	00
అముదాలు	72	00	75	00
వేరుశనగపిండి			35	50
యెరండి పిండి			20	25
మెంతులు			68	70

28 వ వారం
అమర్ టాకీస్
చిల్కలగూడ
రామదాసు

నేటి రాత్రి
ఆర్. ఎ. ఆర్టు ప్రొడక్షన్స్:
శ్రీరామ్ భరత్ మిలన్
(ఈస్టుమన్ కలర్)
తా: పృథ్వీరాజ్, నిరూపారాయ్, మహిపాల్, అనితాగుహ.
అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
జగతి పిక్చర్స్ రిలీజ్

8వ సంయుక్త వారం
పుష్ప పిక్చర్స్:
చిత్రలేఖ
(ఈస్టుమన్ కలర్)
ashok kumar
meena kumari
pradeep kumar
mehmood
PUSHPA PICTURES'
Chitralekha
in EASTMANCOLOR
తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, మినోముంతాజ్, మహమూద్, నూతన తారలోకనా.
దర్శకత్వం: కేదార్ శర్మ. సంగీతం రోషన్.
నౌరంగ్ హైదరాబాదు, మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
—విజయ రిలీజ్.

14వ సంయుక్త వారం
డి.వి.యస్. ఎంటర్‌ప్రైజెస్
మంగమ్మ శపథం
సంగీతం- టి.వి.రాజు...
దర్శకత్వం- బి.విఠలాచార్య
ఉషారిలీజ్....
తా: ఎస్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజబాల, రాజశ్రీ.
బసంత్ హైదరాబాద్ సెలెక్టు లోలారం
ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి!
చందమామ వారి.....
దొరికితే దొంగలు
దర్శకత్వం- పి. సుబ్రహ్మణ్యం
కమల్ 3 రాజేశ్వర్
ప్రొద్దుటూరు రాజ సికింద్రాబాదు ఆటలు

నేడే చూడండి!
బాబూ మీవీస్
తేనెమనసులు
(ఈస్టుమన్‌కలర్-చిత్రం)
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు * నిర్మాత: C. సుందరం *
శ్రీఫిలింస్...
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్ పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

4వ సంయుక్త వారం
అభిమాన కళాభాగణంతో, అలరించే హాస్యంతో, ఆశించే ఆదర్శంతో సమర్పించబడిన మనోహర చిత్రం.
రాజరాజేశ్వరి ఫిల్మ్స్ కంపెనీ వారి:
చదువుకున్న భార్య
దర్శకత్వం: కె. బి. నాగభూషణం
సంగీతం: అశ్వద్ధామ
తా: శాంతారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, వాసంతి, నాగయ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, చలం, శారద, పేకేటి శివరాం.
ప్రభాత్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.
మరియు రాజరాజేశ్వరి వరంగల్ వెంకటలక్ష్మి ఖమ్మంమెట్ రోజ్ టాకీస్ కరీంనగర్

జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి

మహబూబ్ నగర్

ఆంధ్రప్రదేశ్ మహబూబ్‌నగర్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్‌లో దిగువ పదవులకు దరఖాస్తులు కోరబడుచున్నవి -

	పదవుల సంఖ్య
(1) సూపర్‌వైజర్స్-	5
(2) క్లర్క్-కమ్-టైపిస్టు-	1
(3) అకౌంటెంట్-	1

యోగ్యతలు :

వర్గం నెం. 1.

(ఎ) మెట్రిక్యులేషన్ లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయివుండాలి.

(బి) హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ లేక రాష్ట్రంలోని పట్టణములలో గల సంస్థలలో కోఆపరేటివ్ శిక్షణపొంది యుండవలెను.

(సి) ఇందుకు సంబంధించిన నిర్ణీత సెక్యూరిటీలు, చెల్లించవలెను.

వర్గం నెం. 2.

(ఎ) మెట్రిక్యులేషన్ లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండాలి.

(బి) ప్రభుత్వంచే నిర్వహించే టైప్‌రైటింగ్ పరీక్ష ప్యాసవవలెను.

(సి) ఆఫీసు పనిలో అనుభవం.

వర్గం నెం. 3.

(ఎ) కోఆపరేటివ్ సంస్థల అకౌంట్ల నిర్వహణలో అనుభవం.

(బి) 1 వ వర్గంలో నిర్ణయించిన ఇతర అన్ని యోగ్యతలు.

స్కేల్స్ :

1 & 2 వర్గములకు రు. 80-150.
3 వర్గమునకు రు. 110-180.

దరఖాస్తులు 25-4-65 లోపు యీ కార్యాలయమునకు అందజేయవలెను.

వి. వెంకటరామారెడ్డి
అధ్యక్షుడు.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయం

టెండర్ నోటీసు

నెం: 418/E(W-6) తేది: 15-4-1965.

దిగువ నుదాహరించిన పనులకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాదు డివిజన్, డ్రయినేజ్ డివిజన్ మరియు సికింద్రాబాదు డివిజన్ యొక్క రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు లైసెన్సుగల ప్లంబర్స్‌నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పని పేరు	కంట్రాక్టు పైకం	కోరబడిన డిపాజిట్ పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు	టెండరు డాక్యుమెంట్ ఖరీదు	టెండర్ డాక్యుమెంట్లు కొనుటకు దరఖాస్తు పంపవలసిన తేదీ	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చేతేది
1	2	3	4	5	6	7	8
1.	సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయ భవనపు మొదటి అంతస్తుకు శానిటరీ ఏర్పాట్లు చేయుట.	రు. 21,800/-	రు. 545/-	1 నెల	రు. 10/-	21-4-1965	28-4-1965
2.	సికింద్రాబాద్, తూర్పు మారేడ్‌పల్లిలో వున్న కంకరరోడ్‌కు మెటలింగ్ చేయుట.	18,212/-	455/-	2 నెలలు	5/-	21-4-1965	28-4-1965

(1) టెండర్లు అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్‌చే 24-4-1965 మధ్యాహ్నం 1-00 గం: వరకు తీసుకొని అదేరోజు సా॥ 2-0 గం॥ (భారతకాలమానం ప్రకారం) తెరువబడును.

(2) షెడ్యూల్లతో టెండర్ డాక్యుమెంట్లను 6 వ కాలంలో పేర్కొన్న ఖరీదు చెల్లించి 23-4-1965 సా॥ 3-0 నుండి 5 గం॥ మధ్యన యీ కార్యాలయంనుండి పొందవచ్చును. అట్టిపైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ట్రెజరీలో 7 వ కాలములో చూపిన తేదీకి చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు ఇవ్వబడదు.

(3) కోరబడిన డిపాజిట్ పైకం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, మున్సిపల్ ట్రెజరీలో నగదుగాచెల్లించి అట్టి వివరమును టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొనవలెను.

(4) ఇంతకుముందు పంపించనియెడల టెండర్‌తోటు ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ జతపరచవలెను.

(5) మద్రాసు డీటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం పని నిర్వహించవలెను.

(6) ఏ కారణం చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమీషనర్‌కు లేక మంజూరీచేసే అధికారికి హక్కు గలదు.

(సం. వహీద్ అహమ్మద్)
అడిషనల్ సిటీ ఇంజనీర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

సదాశివపేట ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

రాష్ట్రఉపాధ్యాయసంఘం, ఆంధ్రప్రదేశ్, కార్యాచరణ సంఘం 10-4-1965నాడు హైదరాబాద్‌లో సమావేశమై 8-8-1965నాడు సదాశివపేటలో జరుపబడిన రాష్ట్రఉపాధ్యాయ సంఘము సదాశివపేట మునిసిపాలిటీ సెక్టర్ శాఖ ఎన్నికలను ధృవపరచినది ఈదిగువవారు నాడు ఎన్నికయినారు:

అధ్యక్షులు శ్రీ యం. వీరారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ డి. కాలకృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీ కె. సదానందరావు, సహాయకార్యదర్శి శ్రీ డి. శంకరప్ప, కోశాధికారి శ్రీ యన్. మానిక్‌రెడ్డి.

విశారద-పూర్వభాగం

ప్రథమశ్రేణి

226 27 841.

ద్వితీయ శ్రేణి

31 222 24 52 61 319 23 61 93 471 536 610 24 86 802 44 54 930 32 1017 32 52 54 63 64 71 72 78 83 90 91 1101 54 78 అండ్ 86

తృతీయ శ్రేణి:

18 20 23 25 26 30 32 35 36 59 72 76 78 79 87 100 2 10 19 60 65 99 200 2 5 6 7 9 12 16 17 20 21 28 31 32 42 44 54 55 57 58 59 60 62 63 66 67 74 93 302 3 12 16 17 18 21 27 37 38 39 51 54 56 58 59 60 62 63 65 66 68 69 73 83 92 96 406 18 19 36 37 38 39 42 43 44 45 46 47 48 49 50 59 61 63 64 65 77 78 82 85 87 88 89 92 94 96 99 503 8 10 24 25 27 28 30 31 32 37 44 45 46 47 49 51 55 56 58 79 88 89 95 99 611 12 13 14 20 21 22 23 30 31 32 33 34 39 40 47 49 51 55 56 57 58 60 61 64 66 70 71 75 80 84 87 91 97 700 5 11 45 46 65 75 82 85 86 87 88 94 98 801 8 10 14 17 21 24 28 29 30 32 33 34 37 38 45 46 51 53 59 63 65 67 72 73 77 903 7 8 10 11 12 13 17 18 20 22 25 26 27 31 33 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 50 51 53 54 56 57 61 63 64 65 67 69 71 72 73 74 76 79 80 81 83 86 89 92 93 95 98 1000 1 2 3 5 7 16 18 20 21 23 25 27 28 29 30 31 33 34 36 38 40 41 47 48 49 50 51 53 55 56 57 59 60 61 62 65 66 67 73 75 77 79 80 81 82 84 85 86 87 88 92 93 94 95 96 97 98 1102 3 4 6 7 9 22 27 31 38 42 45 46 47 52 53 55 57 58 60 67 68 79 82 89 90 93 95 96 99 1200 2 3 4 6 7 8 11 13 14 15 16 17 18 20 24అండ్ 25.

ఉత్తరభాగము

ప్రథమశ్రేణిలో ఎవరును ఉత్తీర్ణులు కాలేదు. ద్వితీయశ్రేణి: 5 82 83 139 227 28.

తృతీయ శ్రేణి. 4 13 15 16 26 60 64 69 77 87 89 92 94 97 101 17 20 22 23 25 29 38 42 43 46 49 51 62 64 65 68 69 70 72 73 78 86 89 93 95 96 98 200 6 7 8 9 10 11 14 15 17 18 21 24 25 28 30.

విశారద ఉత్తరభాగము పూర్తిచేసినవారు: 11 14 65 66 68

[illegible] కొన్ని కేంద్రాలిఅభ్యర్థుల ఫలితములు రద్దుచేయబడినవి. పరిషత్తు కార్యదర్శి తెలియజేశారు.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేది: 16-4-65

దిగువ నుదాహరించిన పనులకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎ. పి. సి. తరగతుల రిజిస్టర్ కంట్రాక్టర్లనుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమిషనర్‌కు అందచేస్తే దిగువ పంతకం చేసిన వారికి 28-4-65 సా॥ 4-0 గం॥ అందజేయవలెను. అట్టివి అదేరోజు సా॥ 4-30 కు తెరువబడును.

టెండర్లు పరిశుభ్రంగా అర్థమయ్యేట్లు వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమిషనర్లు బద్ధులుకారు. టెండర్ షెడ్యూల్ ను మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖనుండి పొందవచ్చును.

టెండర్ వెంట ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ జతపరుచవలెను.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా పైకం	ధరావతు పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు
1.	ఖైరతాబాద్ జంక్షన్ నుండి సెకేరియట్ భవనములవరకు కాలిబాటపైన షాబాద్ రాయి వరచుట.	47.400/-	1185/-	6 నెలలు
2.	పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి రవీంద్రభారతివరకు సిసిరోడ్ ను విస్తీకరించుట.	40,800/-	1020/-	,, ,,
3.	వి. జి. ఆఫీసు నుండి రవీంద్ర భారతి వరకు కాలిబాటలపైన షాబాద్ రాయి వరచుట.	34,800/-	868/-	5 నెలలు
4.	పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి బషీర్‌బాగ్ వరకు సిసి రోడ్ ను విస్తీకరించుట.	33,800/-	845/-	,, ,,
5.	పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి రవీంద్రభారతి వరకు కాలిబాట తగ్గించి మరియు షాబాద్ రాయి వరచుట.	27,200/-	680/-	4 నెలలు
6.	పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి బషీర్‌బాగ్ జంక్షన్ వరకు			

(డి. గోపాల్ రెడ్డి)

సిటీఇంజినీర్.



ఏండ్లు ఇవాళలో

● 1865 లో స్థాపించబడి, మొదట మువ్వయి ఏండ్లు, మా బ్రాంచీలు తెరవబడ్డ కొద్ది ప్రదేశాలలో మా స్థితిగతులు గట్టివరవటంలో సరిపోయింది.
● గత శతాబ్దాంతంలో, దేశ ఆర్థికస్థితి సన్నగిల్లింది: ఆ నిర్వీర్యమైన కాలాన్ని దాటుకు వచ్చాము.
● ప్రస్తుత శతాబ్దారంభంలో, దేశంలోని బ్యాంకులన్నీ మట్టమైపోయేస్థితి ఏర్పడింది: ఆ తుపానును తట్టుకో గలిగాము.
● ద్వితీయ ప్రపంచ సంగ్రామం జరుగుతున్న కాలంలో దేశంలోని బ్యాంకులన్నీ సర్వతోముఖంగా ముందంజ వేసినవి: ఆ పురోభివృద్ధిలో మేము పాల్గొన్నాము.
● యుద్ధానంతరం అభివృద్ధి కాలం: అందు దేశ పారిశ్రామిక ఆర్థిక సంపదను పెంపొందించటానికి మా శక్తి కొలది సహాయపడ్డాము.
● దేశంతో పాటు మేమూ పెరిగాము: కాలంలోని మార్పుల అవసరాలలో అన్నివేళలందు మా దృక్పథాలు, మా విధానాలు సహకరించినవి.
● మా జీవితంలోని రెండవ శతాబ్దంలో అడుగు పెట్టబోతున్నాము, మొదటి శతాబ్దంలో మాదిరే, రెండవ శతాబ్దంలో గూడా మా ప్రథమ లక్ష్యం, మా హృదయాంతర్గత కోరిక మనదేశానికి మన జనబాహుళ్యానికి సేవచేయటమే.

అతిప్రాచీన భారతీయ జాయింట్ స్టాక్ బ్యాంకు

అలహాబాద్ బ్యాంకు లిమిటెడ్

(రిజర్వ్ బ్యాంక్‌కు ఎపిలియేట్ చేయబడినది)

స్థాపితం 1865

రిజిస్టర్డు ఆఫీసు: 14, ఇండియా ఎక్స్‌ఛేంజ్ ప్లేస్, కలకత్తా-1.

యస్.పి. హూరి, చైర్మన్ — జి. రిరి, జనరల్ మేనేజర్

A 5145

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for he Golkonda Publications Ltd at Golkonda Printing Press. Hyderabad (A.)

ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దుగ్రామాల యథాతథ స్థితి

ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రుల అంగీకారం

చిరాకొండ (బలిమెల), ఏప్రిల్ 16

ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు ప్రాంతములోని తొమ్మిది గ్రామాల స్థితిని యథాతథముగా ఉంచాలని నిన్న ఇక్కడ ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు శ్రీ సదాశివ్ త్రిపాఠి, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మధ్య జరిగిన సమావేశములో అంగీకారము కుదిరింది.

ఈ గ్రామాలలో శిస్తువసూలు, పరిపాలనా విషయమై ఇటీవల ఆవివాదము కలెత్తిన సంగతి పాఠకులకు విదితమే.

ఉభయ ముఖ్యమంత్రులు జరిపిన పత్రికా సమావేశములో శ్రీ త్రిపాఠి మాట్లాడుతూ ఒరిస్సా - ఆంధ్ర సరిహద్దును కమీషన్ సూచించిన విధముగా తన రాష్ట్రము ఒప్పుకుంది. కాని ఒరిస్సా చాలా ఏళ్ళక్రితము ఈగ్రామాలపై ఆంధ్రప్రదేశ్ యాజమాన్యాన్ని అంగీకరించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వాదిస్తూంది. తాను పైళ్ళు పరిశీలించాక తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని అన్నారు.

ఇద్దరు ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని మళ్ళీ కొంతకాలము తర్వాత చర్చించవలసిందని నిర్ణయము తీసుకున్నారు.

ఆలుగడ్డను తక్కువ పండించటంలోను మనదే అగ్రతాంబూలం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

12 సంవత్సరాల నుంచి పరిశోధన చేస్తున్నా సిమ్‌లాలోని ఆలుగడ్డల పరిశోధన కేంద్రం హెక్టారు సగటు పంటను హెచ్చింపజేయలేకపోయినందుకు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖపై రిపోర్టులో ఎస్టిమేట్సుకమిటీ విమర్శించింది.

ఇతర దేశాలతో పోల్చి చూస్తే భారతదేశములో హెక్టారుకు సగటు పంట కన్నా కష్టముగావుందని కమిటీ విమర్శించింది.

నెదర్లాండులో హెక్టారుకు 281 డెన్మార్కులో 199 క్వింటాళ్ళు పండిస్తే భారత దేశములో 72 క్వింటాళ్ళు మాత్రమే పండుతుంది.

ఈ విషయములో సమాగమయిన కార్యక్రమం తీసుకొని పనిచేయాలని అంచనాల కమిటీ సిఫార్సుచేసింది.

రాకపోకలు

శ్రీమతి సదాలక్ష్మి

హైదరాబాద్, ఏప్రిల్ 16

సాంఘిక సంక్షేమశాఖా మంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి ఏప్రిల్ 24 వతేదీన హైద్రాబాదునుంచి బైలుదేరి విజయవాడ వెళ్తారు. ఆతర్వాత రాజమండ్రి వెడుతారు. మరుసటి రోజు అన్నవరంలోని సాంఘికసంక్షేమ సంస్థలను సందర్శిస్తారు. ఏప్రిల్ 26వ తేదీన కొత్తపేట వెళ్తారు. మరుసటి రోజు కవిటంలో మహిళా సంఘానికి ప్రారంభోత్సవంచేస్తారు. చింతలపూడిలో జిల్లా సాంఘిక కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. ఏప్రిల్ 28వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

పంచాయతీరాజ్ మంత్రి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య, ఏప్రిల్ 19 వ తేదీన హైద్రాబాదునుంచి బైలుదేరి నాగార్జునసాగర్ వెళ్తారు. ఆతర్వాత పెదపూడి (నల్లగొండజిల్లా) పంచాయతీ సమితి సందర్శిస్తారు. మరుసటిరోజు ఒంగోలు, నెల్లూరు, తిరుమలై వెళ్తారు. ఏప్రిల్ 21, 22 తేదీలలో చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు. ఏప్రిల్ 23 వ తేదీన గూడూరు పంచాయతీ సమితి సభ్యుల సమావేశములో ప్రసంగిస్తారు. మరుసటిరోజు నెల్లూరు, విజయవాడలకు వెళ్తారు. ఏప్రిల్ 25 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

గవర్నరు పర్యటన

ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఏప్రిల్ 28 వ తేదీన హైద్రాబాదునుంచి విమానంలో బైలుదేరి మద్రాసు వెళ్తారు. అక్కడినుంచి అదేరోజువిమానంలో బైలుదేరి కోయంబత్తూరు వెళ్తారు. ఆతర్వాత కారులో బైలుదేరి పాలఘాట్ వెళ్తారు. వెళ్తారు. ఏప్రిల్ 25 వ తేదీన గురువయ్యూరు, ఎర్నాకులం వెళ్తారు. ఏప్రిల్ 27 వ తేదీన కొట్టాయం వెళ్తారు. మరుసటిరోజు తిరువేండ్రము వెళ్తారు. మే 2 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

విద్యుచ్ఛక్తి కార్మికుల మరొక సంఘం

శ్రీ జి. సంజీవరెడ్డి నాయకత్వాన ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 16

విద్యుచ్ఛక్తి కార్మికుల యూనియన్‌లు స్వతంత్రముగా వ్యవహరిస్తున్నవి. కొన్నికలిసి శాసనసభ్యులు. ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీవర్కర్సు యూనియన్ ఏర్పాటుచేశాయి. ఒక తాత్కాలిక కమిటి ఏర్పాటు చేయబడింది.

విద్యుచ్ఛక్తి కార్మికులకు తక్కువ రేటుకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని, జీతాలు సవరించటానికి ఒక కమీషను వేయాలని, గృహ నిర్మాణానికి అప్పులు ఇవ్వాలని వారు తీర్మానాలు చేశారు.

నాగవిద్రోహులకు పాక్ ప్రోత్సాహం

తీవ్రంగా ఆక్షేపణీయమైన స్నేహవిరుద్ధచర్య అని భారతప్రభుత్వ నిరసన పత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

నాగ రాష్ట్రములో హింసాత్మక చర్యలకు, ఇతర ఘాతుకాలకు అనుకూలముగా నాగ విద్రోహులకు ప్రోత్సాహ మిచ్చి సహాయము అందజేయడము తీవ్రముగా ఆక్షేపణీయము, అక్రమమని భారత ప్రభుత్వము పాకిస్తాన్‌కు ఘాటైన నిరసన పత్రము పంపింది.

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషన్ కార్యాలయానికి ఈ నిరసన పత్రము నేడు అందజేయ బడింది.

నాగవిద్రోహులకు, ఇతర భారతీయ కొండ తెగలవారికి తమ దేశములో వసతి కల్పించి, శిక్షణ నిచ్చి, ఆయుధాలు సహాయముచేసి, పేలుడు పదార్థాలు మందుగుండు సామగ్రి ఇవ్వడాన్ని తక్షణము నిలిపివేయవలసిందనికూడా భారత ప్రభుత్వము తమ నిరసన పత్రంలో పాకిస్తాన్‌ను కోరింది.

1964 అక్టోబరు-నవంబరు నెలలలో పాకిస్తాన్‌కు జారుకున్న 1500 మంది నాగ విద్రోహులిప్పుడు పూర్తిగా తయారై ఆయుధాలతోపాటు తిరిగి వస్తున్నట్లు భారతాధికారులకు వర్తమానము అందినది. ఇటువంటి ప్రోత్సాహములవల్ల ఉద్దేశపూర్వకముగా పాకిస్తాన్ నాగవిద్రోహుల చర్యలకు మద్దతునిస్తున్నట్లు, వారి విధ్వంస చర్యలను కొనసాగింపజేస్తున్నట్లు అవుతున్నదని భారత ప్రభుత్వం పేర్కొన్నది. ఈ విషయాలలో పాకిస్తాన్ అంటీ ముట్టని జవాబులు చెబుతున్నప్పటికీ నాగవిద్రోహుల్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్నట్లు తిరుగులేని సాక్ష్యాధారాలున్నాయనీ ఇటువంటి వైఖరి స్నేహవిరుద్ధ చర్యయేకాక నాగరాష్ట్ర శాంతి సంప్రదింపుల వైఫల్యాన్ని ఆశించి చేస్తున్నట్లు ఫలితంగా తీవ్రముగా నిర్ణయించుకోవలసి వస్తుందనీ భారత ప్రభుత్వము హెచ్చరించింది.

నూరుశాతం పన్నులు వసూలు

మేడ్చల్ సమితి నిశ్చయం

హైదరాబాదు, ఏప్రిల్ 16

మే నెలాఖరులోగా సమితి ప్రాంతంలోని అన్నిపంచాయతీలలో పన్నులు నూరుశాతం వసూలుచేయాలని 18 వ తేదీన సమావేశమైన మేడ్చల్ సమితి సాధారణ సమావేశం నిశ్చయించింది. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రతిపంచాయతీ వచ్చే ఖరీఫ్ సీజను పంటకు ఒకవ్యవసాయప్రణాళిక రచించాలని, ఆ మేరకు పంచాయతీలకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని నిశ్చయించారు.

పంచాయతీరాజ్ కార్యకర్తల సమావేశం

ఏప్రిల్ 25న మేడ్చల్‌లో పంచాయతీరాజ్ కార్యకర్తల హైద్రాబాద్ జిల్లా సమ్మేళనం జరుగుతుంది.

ఈసమ్మేళనానికి సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి సర్వసన్నాహాలు చేస్తున్నారు.

శ్రీ శివబాలయోగీంద్రులు

నిద్దంబర్ బజార్ మార్వాడీ సత్రంలో నేడు ఉదయం 9 నుండి 1 గంట, సాయంత్రం 4 నుండి 8 వరకు భక్తులకు దర్శనమిచ్చెదరు.

అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్:

ఇండియాపై రుమేనియా 5-0 విజయం

జాజ్రాబా (యుగోస్లావియా) ఏప్రిల్ 16

ఇక్కడ జరుగుతున్న 28వ అంతర్జాతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో [illegible] భారత టెన్నిస్ జట్టు కోల్పోయింది. గతరాత్రి రుమేనియాతో 5-0స్కోరు పై ఓడిపోవడంతో ఇండియాకు ఈఅవకాశం తప్పింది.

లోగడ రెండు దేశాలతో జరిగిన పోటీలలో భారతీయ ఆటగాళ్ళు ఘన విజయం సాధించారు. గీకు, లెబనాన్ ఆటగాళ్ళను వీరు 5-0 స్కోరుపై ఓడించారు. ఈ విజయాల మూలంగా ఇండియాకు 12దేశాల రెండవవర్గంలో ఆడ అవకాశం లభించింది.

భారతజట్టునాయకుడు గౌతమ్ దివాన్, ఖాదాయ్‌జీని మొదట ఆడనివ్వడానికి బదులు తానే మొట్టమొదట ఆడడంద్వారా పొరపాటుచేశాడు ఆయన ఏకాగ్రతను కోల్పోయి ప్రత్యర్థులకు అనేక పాయింట్లు ఇచ్చేశాడు. దివాన్ కాలిర్జన్‌తో 21-14,21-10 స్కోరుపై, డోరియన్ గియుర్గ్యుతో 21-18, 21-14 స్కోరుపై ఓడిపోయాడు.

ఎం.ఆర్.సి.కి కేరళ ఫుట్‌బాల్ ట్రాఫీ

తిరువేండ్రం, ఏప్రిల్ 16

విల్లింగ్టన్‌కు చెందిన ఎస.ఆర్.సి. ఫుట్ బాల్ జట్టు, సికింద్రాబాదుకు చెందిన ఇ.ఎం.ఇ. కేంద్రం జట్టును ఒకేఒక గోల్‌తో ఓడించి కేరళ ట్రాఫీని గెలుచుకున్నది. ఈఉభయ జట్లకుమధ్య జరిగినపోటీ జయాపజయాలు తేలకుండా ముగిసింది. లెఫ్టు ఏక్స్ టీమ్ ఆల్‌ఫోన్స్ గెలుపు గోల్‌ను సాధించాడు.

పటౌడీకి అనుమతి

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

ఈ వేసవికాలంలో సర్కిల్స్ జట్టుతరపున కౌంటీ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనడానికిపటౌడీ నవాబుకు భారత క్రికెట్ కంట్రోలుబోర్డు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఐతే ఈ సంవత్సరం జూన్ నుంచి ప్రారంభం కానున్న భారతీయ వర్తమాన శ్రీకెట్లర్ల జట్టు పర్యటనకు ఇందువల్ల అంతరాయం కలుగకూడదనీ అప్పటికి పటౌడీ భారతజట్టుతో కలవాలనీబోర్డు షరతు పెట్టింది.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారము పటౌడీ మే మొదటివారంలో లండన్ వెళ్ళి సర్కిల్స్ తరపున కొన్ని మ్యాచులలో ఆడి భారత హైకమీషనర్ ఎలెవన్ జట్టుకూ, భారతజట్టుకూ మధ్య జూన్ మొదటి తేదీన ప్రారంభంకాగల మ్యాచ్‌లో పాల్గొంటాడు.

వర్తమాన క్రికెటర్ల పరుగులు

మద్రాసు, ఏప్రిల్ 16

వర్తమాన భారతక్రికెటర్లఇంగ్లాండు [illegible] ఎని కచేయటానికిగాను పరిశీలనార్థం మద్రాసుకు ఆహ్వానించబడిన 19మంది ఆటగాళ్ళలో నలుగురుతప్ప మిగిలిన 15 మంది ఆటగాళ్ళు హాజరయ్యారు. హైద్రాబాదు ఆటగాడు, మహేంద్ర కుమార్ తోపాటు యు. కులకర్ణి రాజేంద్రగోయెల్, అఘమేలు హాజరు కాలేదు.

భారత క్రికెట్ కంట్రోలు బోర్డు నిర్ణయించిన వయస్సు-22 సంవత్సరాలును మించివున్నందుకు రాజేంద్ర గోయెల్ మద్రాసు పరుగులకు హాజరుకాలేదట. నిర్ణీత వయస్సుకంటే గోయెల్ ప్రాయం 7 నెలలుమాత్రమే ఎక్కువ కాబట్టి అతన్ని ఈఎన్నికకు పరిశీలించడం భావ్యమని భా. క్రి. కం బోర్డు ముఖ్యులు అభిప్రాయపడుతున్నారు.

నిర్ధారణసంఘం సభ్యులు దత్తారాయ్, మహాదేవ్ మంత్రిలు క్రీడాకారుల ఆటతీరును పరిశీలించారు. తుది నిర్ణయం జట్టునాయకుడు, మేనేజర్ల ఎన్నిక జరిగినతరువాత జరుగుతుంది

చివరి టెస్టులో పాకిస్తాన్ విజయం

కరాచీ, ఏప్రిల్ 16

పాకిస్తాన్, న్యూజీలాండ్ క్రికెటు జట్లకుమధ్య ఇక్కడ జరిగిన మూడవ (చివరికి) టెస్టుమ్యాచ్‌లో పాకిస్తాన్ ఎనిమిదివికెట్ల ఆధిక్యతతో గెలుపొందింది. పాకిస్తాన్ ఓపెనింగ్ బాట్స్‌మన్ మహమ్మద్ ఇలియాస్ రెండవ ఇన్నింగ్సులో 26పరుగులు సాధించి తనజట్టు విజయానికిప్రధానముగాతోడ్పడ్డాడు.

న్యూజీలాండ్ మొదట బ్యాటింగు ప్రారంభించి మొదటఇన్నింగ్సులో 285 పరుగులు చేసింది. పాకిస్తాన్ మొదటఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 307 పరుగులుచేసి ఆటముగిసినట్లు ప్రకటించింది. న్యూజీలాండ్ రెండవ ఇన్నింగ్సులో 223 పరుగులు చేయగా పాకిస్తాన్ రెండువికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది.

జన్మభయిదుశిక్ష కొట్టివేత

హైదరాబాదు, ఏప్రిల్ 16

భార్యనుచంపాడనే నేరంపై చిత్తూరు సెషన్స్‌జడ్జి దొడ్డగం సుబ్రహ్మణ్యానికి జన్మఖయిదు విధిస్తూ ఇచ్చిన తీర్పును మొన్నటి రోజున ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది.

నేరస్తుడు నేరం చేశాడనటానికి ఆధారాలుగాని, నేరంచేసే ఉద్దేశం గాని కనబడలేదని హైకోర్టు అభిప్రాయ పడింది.

తాత్కాలికమైన లీజుపై మామిడిపండ్ల దుకాణాల ఏర్పాటుకు

ప్లాటు వేలం

ఈ దిగువ పేర్కొనబడిన షరతులమేరకు మామిడిపండ్ల దుకాణాలు ఏర్పాటుచేసే నిమిత్తం తాత్కాలికలీజుపై 18-4-1965 నుండి 30-6-1965 వరకు 2న్నర నెలల కాలానికిగాను హైదరాబాద్ లోని పుల్లి బావలీ పోలీసుస్టేషన్ వెనుకగల ఖాళీ ప్రభుత్వపు ప్రదేశాన్ని ఈ కార్యాలయానికి సంబంధించిన పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ జనరల్ సబ్‌డివిజన్ అసిస్టెంటు ఇంజనీరు 18-4-1965 నాటి ఉదయం 10 గంటలకు వేలం చేయిస్తారని ఇందుమూలముగా ఎల్లరకూ తెలుపబడుతున్నది:-

1. పాటకొట్టివేయబడిన వ్యక్తి పాట పాడిన మొత్తాన్ని అరవముగా రు. 500 లను హైదరాబాద్ ఖైర్తాబాద్ లోని పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు, బిల్డింగ్స్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వద్ద డిపాజిట్ చేయాలి.
2. భూమిని రెండు ప్లాట్లుగా విభజించాలి, ప్రదేశంపైనే ఆ విభాగం గుర్తింపబడుతుంది.
3. లీజుకు సంబంధించిన ఇతర వివరాలు, ప్రదేశపు ప్లాను యీ దిగువ సంతకంచేసిన వారి కార్యాలయంలో కార్యాలయం పనిచేయు దినాలందు ఉదయం 10-30 నుండి సాయంత్ర 5 వరకూ తెలుసుకొనవచ్చును.

(సం) ఎ. వి. నరసింహం

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.

హైద్రాబాద్, బిల్డింగ్స్ డివిజన్.

నేడే చూడండి!

మాయని పాటలతో

పాండవ వనవాసము

దర్శకత్వం K. కామేశ్వరరావు. నిర్మాత: A.S.R. ఆంజనేయులు

సాగర్ - హైద్రాబాద్ — ప్యారడైజ్ - సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు.

—వాణి రిలీజ్.

నేడే చూడండి — నేడే చూడండి

విశ్వశాంతి వారి

మారని మనసులు

నిర్మాత: విశ్వేశ్వరరావు — దర్శకత్వం: శ్రీధర్

తారాగణం: కల్యాణ్‌కుమార్, దేవిక, నంబియార్.

రాహత్ — ఆటలు: 2-30, 6-00, 9-30.

రీగల్ — ఆటలు: 3-00, 6-30, 9-30.

—వాణి రిలీజ్.